తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :266 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 09 గురువారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 99484 62690



## ఢిల్లీలోని సీఎం బంగ్లా వద్ద
# హైడ్రామా
### ఆప్ నేతలను అడ్డుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, జనవరి 8 తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలోని సీఎం బంగ్లా వద్ద హైడ్రామా నెలకొన్నది. అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు షీష్ మహల్ ఆధునీకరణంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ వంటివి ఏర్పాటు చేసుకున్నారని బీజేపీ ఆరోపించింది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ దీనిని ఖండించింది.

వివరాలు 2లో

# అమెరికాలో మరోమారు కార్చిచ్చు
### లాస్ ఏంజిల్స్‌లో వేల ఎకరాలు దగ్ధం
### సురక్షిత ప్రాంతాలకు 30వేలమంది తరలింపు

**న్యూయార్క్,జనవరి8తెలుగు వెలుగు:**



అమెరికాలో కుబేరులకు ఆవాసాలైన మూడు నగరాల్లో లాస్ ఏంజెలెస్ ఒకటి. ఇప్పుడు ఆ సిటీలోని అత్యంత ఖరీదైన ప్రదేశాన్ని కార్చిచ్చు చుట్టుముట్టింది. దీంతో వేలాది ఎకరాల్లోని విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి.

వివరాలు 2లో

## ఫార్ములా కేసులో పైసా
# అవినీతి లేదు






- కేసులు అసలు సమస్యే కాదు
- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,జనవరి8తెలుగు వెలుగు:**

కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను‘ అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు‘ అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మెత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ‘2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా.

వివరాలు 2లో

# హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి
### ఆప్‌కు మద్దతు పలికిన మమతా బెనర్జీ

ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జనవరి8తెలుగు వెలుగు:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మద్దతు ప్రకటించినట్లు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'థాంక్యూ దీదీ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ‘ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌నకు తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. మమత దీదీకి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. థాంక్యూ దీదీ.

వివరాలు 2లో

## రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల
# నిర్మాణం
### ప్రతి ఊరు నుంచి మండలం వరకు ఏర్పాటు
### సిఎం ఆదేశాలతో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్,జనవరి8తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీ, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. సరైన రహదారి సౌకర్యాలు లేక పోవడమే పల్లెల వెనకబాటుకి కారణమని ప్రభుత్వం పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాన్ని చేపడుతోందని అన్నారు.

వివరాలు 2లో

## స్పేస్ నిర్మాణానికి
# ప్రధాని గ్రీన్ సిగ్నల్ :
### ఇస్రో కొత్త చీఫ్

**తిరువనంతపురం, జనవరి 8 తెలుగు వెలుగు:**

ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు.



వివరాలు 2లో

## మహాకుంభమేళాకు దేశవిదేశాల నుంచి
# 40 కోట్ల మంది
### రైల్వేశాఖ పెద్ద ఎత్తున ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు

**న్యూఢిల్లీ,జనవరి8తెలుగు వెలుగు:**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. యాత్రికులు, భక్తులను చేరవేసేందుకు రైల్వే శాఖ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. వీటిలో పది వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా.. మూడు వేలు ప్రత్యేక రైళ్లు. మేళా జరగడానికి 2-3 రోజుల ముందు..

వివరాలు 2లో



## రోడ్డు ప్రమాద బాధితులకు
# నగదు రహిత చికిత్సలు
### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ,జనవరి 8 తెలుగు వెలుగు:**

కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు.



వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## రేషన్ బియ్యం అక్రమాలపై

# చర్యలేవీ !

పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలోబియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేవాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యం ధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈ పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ద అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం. ఈ బియ్యం ఆటో, లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రానిదని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్‌లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిదర్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. కాకినాడ ఓడరేవులో సిద్ధంగా వున్న ఓడను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీ చేసి సీజ్ చేయమని ఆదేశించారు. విశాఖపట్నం ఓడరేవులో రాష్ట్ర సివిల్ సప్లరు శాఖ మంత్రి ఇలాగే ఓ ఓడను తనిఖీ చేసి అందులో వున్న బియ్యం పేదల బియ్యమేనని ప్రకటించారు. ఇక తెలంగాణలో ఎంత దోచకున్నారో కిక్కురుమనడం లేదు. ఒకవైపు తిండి లేక పేదలు అల్లాడుతుంటే ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందే. అధికార పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడంవల్ల, అందులో ఎక్కువ మంది బియ్యం అమ్ముకునే వారు వుండే అవకాశం ఉంది. కానీ అత్యధిక పేదలు రేషన్ బియ్యంతోనే నెలలో కొద్ది రోజులైనా కడుపు నింపుకుంటున్నారు. ఇలా అక్రమాలను పక్కన పెట్టి సన్న బియ్యం ఇస్తామని ఒకరు, నాణ్యమైన బియ్యం ఇస్తామని మరొకరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత...బియ్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. రేషన్ కార్డులకు ఇస్తున్న బియ్యానికి కిలో రూ.43.50 ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇంత ఖర్చు చేసినా పేదలకు మంచి బియ్యం ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నది కూడా ప్రశ్నే. ధాన్యం సేకరణ నుండే పాలకులు,ఉన్నతాధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారు. నివాస ప్రాంతాల్లో స్టోర్ల ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నేరుగా ఇతర రాష్ట్రాలకు తరలించి నాయకులు అప్పనంగా సంపాదించుకుంటున్నారు. గ్రామాల వారీగా కార్డులు ఉన్నవారి వివరాలు సేకరించి, అందులో పేదలు ఎంతమందన్నది గుర్తించాలి. నిజమైన పేదలకే బియ్యం అందాలి. బియ్యం ధరలను కూడా సవరించాలి. అప్పుడే ఈ పథకంలో అక్రమాలను నిరోధించగలం.

ప్రజా పంపిణీలో అక్రమాలను అరికట్టాలి. దోషులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అసలు సిసలు పేదలకు అందించాలి.సార్వత్రిక ప్రజా పంపిణీ అమలు కొరకు ఉద్యమించాలి. అయితే పేదలు ఎవరన్నది కూడా నిర్వచించాలి. ఇన్నేళ్లుగా వారు పేదలుగానే ఎందుకు మగ్గుతున్నారో అధ్యయనం చేయాలి. ఇన్నేళ్లుగా పథకాలు వారికి అందుతున్నా ఎందుకు పేదరికం నుంచి బయటపడడం లేదో కూడా అధ్యయనం చేయాలి. ప్రభుత్వాలు కేవలం ప్రేక్షకపాత్రను వదిలి పనిచేయాలి.

## హ్యాట్రిక్ విజయం కోసం

# ఆప్ కృషి

మొదటిపేజీ తరువాయి

మా మంచి చెడుల్లో మీరు ఎల్లప్పుడూ అండగా నిలిచారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాజా పరిణామంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌నకు మద్దతుగా నిలిచిన 'ఇండియా' కూటమి మిత్రపక్షాల జాబితాలో తాజాగా ఆప్ చేరడం గమనార్హం. గతంలో సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించాయి. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఆప్.. ఆ తర్వాత జరిగిన హరియాణా ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో మత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2015లో 67 స్థానాలు గెలుచుకొని తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్.. ఆ తర్వాత 2020లో 62 సీట్లతో అధికారం నిలబెట్టుకుని ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేస్తోంది.

## ఢిల్లీలోని సీఎం బంగ్లా వద్ద

# హైడ్రామా

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో బుధవారం రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియాతో కలిసి ఆ బంగ్లా వద్దకు వెళ్లారు. బీజేపీ ఆరోపణలు తప్పని నిరూపించేందుకు, 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని బంగ్లాలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు ఆప్ నేతలను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో వారు అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. కాగా, ఈ సందర్భంగా ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ బీజేపీపై మండిపడ్డారు. ఆ పార్టీ అబద్ధాలు బయటపడ్డాయని అన్నారు. 'సీఎం నివాసంలో బంగారు మరుగుదొడ్డి, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ ఉన్నాయంటూ బీజేపీ నేతలు కొన్ని నెలలుగా గోల చేస్తున్నారు. ఇవాళ మీడియాతో పాటు ఇక్కడకు వచ్చాం. బీజేపీ నేతలు కూడా రావాలని కోరాం. వారు చెప్పిన బంగారు మరుగుదొడ్లు, స్విమ్మింగ్ పూల్ ఎక్కడ ఉన్నాయో చూడాలనుకున్నాం. అయితే పోలీసులు, వాటర్ ఫిరంగులను మోహరించారు. లోనికి అనుమతిస్తే అసలు నిజం బయటపడేది' అని అన్నారు. మరోవైపు ప్రధాని మోదీ అధికార నివాసం 'రాజ్ మహల్' అని ఆప్ నేతలు విమర్శించారు. దీని కోసం రూ.2,700 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. దమ్ముంటే ప్రజా ధనంతో నిర్మించిన ప్రధాని లగ్జరీ హౌస్‌లోకి మీడియాను అనుమతించాలని బీజేపీకి సవాల్ చేశారు. ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ ఆ తర్వాత ప్రధాని నివాసం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు

# నగదు రహిత చికిత్సలు

మొదటిపేజీ తరువాయి

ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని.. అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

## మహాకుంభమేళాకు దేశవిదేశాల నుంచి

# 40 కోట్ల మంది

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత 2-3 రోజుల వరకు రైళ్లు నడుస్తాయి. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రాలను కలుపుతూ 560 రింగ్ రైళ్లు నడుపనుంది. ప్రయాగరాజ్- అయోధ్య- వారాణసీ-ప్రయాగ్‌రాజ్, ప్రయాగరాజ్- సంగమ్ ప్రయాగ్- జాన్‌పూర్- ప్రయాగ్- ప్రయాగరాజ్, గోవింద్‌పురి-ప్రయాగరాజ్-చిత్రకూట్-గోవింద్‌పురి, ఝూన్సీ-గోవింద్‌పురి- ప్రయాగరాజ్- మాణిక్‌పూర్-చిత్రకూట్-ఝూన్సీ మార్గాల్లో వీటిని నడుపుతారు. ప్రయాగరాజ్ ప్రాంతంలోని మొత్తం 9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను కూడా రైల్వే ఏర్పాటుచేస్తోంది. భక్తులు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), రాష్ట్ర రైల్వే పోలీసుకు చెందిన 18 వేల మందికిపైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఉత్తర మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణికులకు వైద్య సేవలు అందించడానికి ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు, ఈసీజీ యంత్రాలతో ప్రయాగరాజ్ జంక్షన్‌లో అబ్జర్వేషన్ రూంను ఏర్పాటు చేశామన్నారు. కాగా మహాకుంభమేళాకు ఆదివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉగ్ర దాడిచేస్తానని, వెయ్యి మందిని చంపుతానని సోషల్ మీడియాలో పోస్టుచేసిన ఆయుషకుమార్ జైస్వాల్‌ను మహాకుంభ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థి. బిహార్‌లోని షాదీజంగ్ వాసి. ఇన్‌స్టాగ్రాంలో నాసిర్ పఠాన్ అనే నకిలీ పేరుతో ఈ బెదిరింపు పోస్టు పెట్టి నేపాల్ పారిపోయాడు. తన పక్కింటిలోని నాసిర్ పఠాన్‌ను ఇరికించేందుకే ఆయుష్ ఆ పేరుతో పోస్టు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

అమరావతి,జనవరి8తెలుగు వెలుగు:



పుత్తడి ధర మరోమారు పెరిగింది..! వరుసగా మూడు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 2024లో గోల్డ్ రన్ హై స్పీడ్‌లో సాగింది. ఈ 2025లో కూడా అంతకుమించి బంగారం పరుగులు తీస్తుందని వ్యాపారవేత్తలు అంటున్నారు. దేశీయ మార్కెట్లో రూ.90 వేలకు చేరే ఛాన్స్ ఉందంటున్నారు..! ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి పై రూ.100 పెరగగా, 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (జనవరి 8) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.72,250గా.. 24 క్యారెట్ల ధర రూ.78,820గా ఉంది. మరోవైపు నిన్న భారీగా పెరిగిన వెండి ధర నేడు స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.92,500గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి రూ.లక్షగా కొనసాగుతోంది.

## ఫార్ములా కేసులో పైసా

# అవినీతి లేదు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు.ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

# అమెరికాలో మరోమారు కార్చిచ్చు

మొదటిపేజీ తరువాయి

ఇక్కడ సంపన్నవర్గాలు నివసించే ది పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు 3000 ఎకరాలు దగ్ధమయ్యాయి. దీంతో 30,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలామంది తమ సామగ్రి, వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి తరలివెళ్లారు. వీధుల్లో పొగ కమ్మేసింది. మరోవైపు ఒక్కసారిగా ప్రజలు రోడ్ల పైకి రావడంతో చాలాచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక్కడ కొండలపై ఉన్న రహదారులు ఇరుగ్గా ఉంటాయి. దీనికితోడు గాలులు ఎక్కువగా వీయడంతో మంటలు తొందరగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ స్పందిస్తూ.. 'చాలా నిర్మాణాలు కాలిపోయాయి. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టొచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు' అని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 13,000 నిర్మాణాలకు కార్చిచ్చు ముప్పున్నట్లు లాస్ ఏంజెలెస్ అగ్నిమాక అధికారి క్రిస్టీన్ క్రాలీ చెప్పారు. బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్, మలిబు, శాన్‌ఫెర్నాండో ప్రాంతాలకు కార్చిచ్చు వ్యాపించే ప్రమాదం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ్గి ÷ర్ అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. హాలీవుడ్ స్టార్లు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ వంటి నటుల ఇళ్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. మరికొందరి ఇళ్లు కూడా అగ్నికీలలకు సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జోబైడెన్ ఇక్కడి కార్చిచ్చుపై స్పందించారు. తరచూ అప్‌డేట్లు తెలుసుకొంటున్నట్లు వెల్లడించారు. అక్కడి ప్రజలకు అవసరమైన అన్నిరకాల సాయాలను శ్వేతసౌధం చేస్తుందన్నారు. స్థానిక అధికారులతో తన బృందం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ్గ÷ర్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ గ్రాంట్‌ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

## స్పేస్ నిర్మాణానికి

# ప్రధాని గ్రీన్ సిగ్నల్ :

మొదటిపేజీ తరువాయి

ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

## రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల

# నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

ఎర్రమంజిలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ కనక రత్నం, చీఫ్ ఇంజనీర్లు, సీఈలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రోడ్ల నిర్వహణ కోసం రూ.1600 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రూరల్ ఇంజనీర్లు కార్యాచరణ సిద్ధం చేయాలని, కొత్త రహదారుల నిర్మాణ అంచనాలు పక్కాగా ఉండాలని సూచించారు. ఇష్టా రీతినా అంచనాలను సవరించొద్దని తెలిపారు. 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరుగుపరచాలని అన్నారు. ఇంజనీర్లే ఈ దేశ నిర్మాతలని అన్న మంత్రి మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కాకతీయుల కాలం నాడు కట్టిన కట్టడాలు ఇంకా పటిష్టంగా ఉన్నాయని గుర్తు చేశారు. అదే రీతిన గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలు ఉండేవిధంగా చూడాలని పేర్కొన్నారు. మహానగరాల్లో రోడ్లు మెరిసినట్టుగానే పల్లెల్లో రహదారులు మెరవాలని, ఆ బాధ్యత గ్రామీణ విభాగానికి చెందిన ఇంజనీరింగ్ అధికారులదేనని అన్నారు. పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా రహదారుల నిర్మాణం జరగాలని అన్నారు. నాణ్యతపై రాజీ పడొద్దని, జిల్లా స్థాయిలో రూరల్ ఇంజనీర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు నివేదించాలని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి 10 ఏండ్లుగా పూర్తికాలేదని, దీనివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక మృత్యువాత పడ్డారని మంత్రి అన్నారు. గతంలో తన నియోజకవర్గంలో సరైన గ్రామీణ రోడ్లు లేక ఎంతో మంది ఆత్మీయులను రోడ్డు ప్రమాదంలో కోల్పోయానని చెప్పారు. పట్టణాల్లో్గ ÷÷-లఓల్గ÷వర్లు, స్కై ఓవర్లు ఉన్నాయి, కానీ చాలా గ్రామాల్లో కనీస రోడ్డు సదుపాయం లేకపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల పల్లెలకు రహదారి సౌకర్యం కలిగిస్తేనే అసలైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఎస్టి వర్గానికి చెందిన తనకు పంచాయతీరాజ్ శాఖ అప్పగించారని అన్నారు. రూరల్ ఇంజనీర్లు సహకారం ఉంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలు ఉండొద్దని, ఆ లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ భాగం పని చేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అధికారులు





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 8 తెలుగు వెలుగు :

స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని , ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ జెన్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. వీడియో కాన్ఫరెన్సు లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ఎస్సి ఎలక్ట్రిసిటీ లీలావతి,అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ , గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరము టేలి కాన్ఫరెన్సు ద్వార జిల్లా లోని మండల తహసిల్దార్లకు అటవీ, ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

# ఆటో మోటార్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి.

తెలుగు వెలుగు ప్రతినిధి

ఖమ్మం ఆర్టీవో గారికి తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఖమ్మం జిల్లా కమిటీ బృందం ఆటో మోటార్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎస్కే లాల్ మియా మాట్లాడుతూ టెన్త్. ఇంటర్. డిగ్రీ. పీజీలు చేసి ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి కోసం ఆటోలు కొనుక్కొని జీవిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగంలో 15 లక్షల మంది ఆటో మోటార్ కార్మికులు పనిచేస్తున్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకోవాలని. ఆటో కార్మికులు ఆటో నిర్వహణ కోసం సంవత్సరానికి 12,000 ఇచ్చి ఆదుకోవాలని. 2019 వాహన రవాణా సవరణ చట్టాన్ని ఎత్తివేయాలి. ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచే విధానాలను ప్రభుత్వం అడ్డగోలుగా ఆటోలు తొలగించడం కాకుండా పాత ఆటోల స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాలు ప్రభుత్వం సబ్సిడీతో అందించాలి. అడ్డగోలుగా ఆటో రేట్లు పెంచి ఫైనాన్సు డీలర్ల జేబులు నింపే విధానాన్ని ఎత్తివేయాలి. బస్టాండ్ రైల్వే స్టేషన్ షాపింగ్ మాల్స్ రద్దీప్రాంతాలు ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి. బస్సు లారీ తదితర వాహన డ్రైవర్ల చట్టపరమైన హక్కులు కనీస వేతనాలు ఈఎస్ఐపి అందేటట్లు చేయాలి ఆటో మోటార్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి ఆటో మోటార్ కార్మికులకు భద్రత లేని జీవితాలకు భద్రత కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కంకణాల శీను ఎడ్లపల్లి ఉపేందర్ లక్ష్మీనారాయణ నాగయ్య రాజు వెంకటేశ్వర్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఇట్లు కంకణాల శీను 888 688 106




# అంతరించిపోతున్న ఏకలవ్య జాతిని కుల వృత్తిని కాపాడండి

తెలుగు వెలుగు ప్రతినిధి

ఈరోజు నా తల్లిదండ్రు రులు స్వయంగా ఈత బరిగతో అల్లిన బుట్టను గాంధీభవన్లో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జాతీయ ఏకలవ్య అధ్యక్షులు ఎస్టీ సెల్ టి పి సి సి ఎక్స్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో సంస్కరణ వలన ఎరుకల జాతి యొక్క కుల వృత్తి కనుమరుగైపోయింది ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిపోయిన ఈ వర్గం ఎస్టీ రిజర్వేషన్ లో ఉంది కనీసం మానవత్వం ఉన్న మనుషులుగా ఈ జాతిని గుర్తించి అభివృద్ధికి సహకరించగలరని కోరడం జరుగుతుంది



# కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యం

స్థానిక సంస్థల్లో కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం

బీఆర్ఎస్ జిల్లా నేత వాకిటి శ్రీధర్

వనపర్తి ప్రతినిధి జనవరి 8 తెలుగు వెలుగు న్యూస్



అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమేనని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అలవి కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండానే ఎనలేని అప్పులు చేసి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలా తీయించారని దుయ్యబట్టారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో సంపద సృష్టించి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో ఉంచారని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, కుంటి సాకులు చూపుతూ రైతు భరోసాను ఎగ్గొట్టడానికి కుయుక్తులు పన్నుతున్నారని దెప్పి పొడిచారు. మహిళలకు నెలకు రూ.2,500 పింఛన్లు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ లకు అదనంగా ఇస్తానన్న తులం బంగారం ఏమైందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని వాకిటి శ్రీధర్ హెచ్చరించారు.

# అంగన్వాడీలకు సరైన వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము పూర్తి వేతనం జమ చేయండి

మంత్రి సీతక్క ను కోరిన ఆడెపు వరలక్ష్మీ

తెలంగాణ తెలుగు వెలుగు జనవరి 08

హైదరాబాద్ లో మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ను మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర (వ్యవస్థాపక) అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి, మినీ అంగన్వాడీ వేతనాలు జమ చేయాలని వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 3989 మినీ అంగన్వాడీ లను గత సంవత్సరం లో ప్రధాన అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేసి, ప్రధాన అంగన్వాడీ లతో సమానంగా 13650 రూపాయలు వేతనాన్ని అమలు చేశారు కానీ మూడు నెలలు మాత్రమే పెరిగిన వేతనాన్ని జమ చేసి అందజేశారు ,గత 9నెలలుగా పాత వేతనాన్ని అనగా (మిని అంగన్వాడీ 7800 ) మాత్రమే అందిస్తున్నారు అని, చాలిచాలని వేతనాలతో రెండు విధాలుగా విధులు నిర్వహిస్తూ మినీ అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని,అప్గ్రేడ్ అయిన కేంద్రాలను ఆయాలను నియమించలసింది గా మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లామన్నారు .ఆర్డర్ కాపీ లు అందుకొని, మూడు నెలల పెరిగిన వేతనం తీసుకొని, కొన్ని కారణాల వల్ల ఆన్లైన్ కాకపోవడం వలన మరలా పాత వేతనం చెల్లించడం చాలా బాధాకరం, క్రింది స్థాయి లో అంగన్వాడీ లు ఇబ్బంది పడుతున్న సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు .మంత్రి సీతక్క స్పందిస్తూ త్వరలో పెరిగిన వేతనంతో పాటు పెండింగ్ వేతనాలను జమ అయ్యే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారన్నారు .ఆర్థిక శాఖ నుండి ఫైల్ ను త్వరగా ఆన్లైన్ చేయాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో (మినీ) అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సునీత,పద్మ,సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 8 తెలుగు వెలుగు :



ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వము గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# నాట్య మయూరి అంజన శ్రీ కి గాన కోకిల నంది పురస్కారం

తెలుగు వెలుగు.ప్రతినిధి. రాయికల్. జనవరి 8.

రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి అంజనశ్రీకి గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవ సందర్భంగా గాన కోకిల నంది పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా అమె చేసిన శాస్త్రీయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. దివ్యాంగులైన బొమ్మకంటి అంజనశ్రీ శాస్త్రీయ కూచిపూడి నృత్యాన్ని నేర్చుకొని జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు అందుకున్నది.అలాగే డిసెంబర్ 3న ప్రభుత్వపరంగా రాష్ట్రీయ అవార్డు అందుకున్నది.మంగళవారం గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల టౌన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో బొమ్మకంటి అంజనశ్రీకి మున్సిపల్ చైర్మన్ ఆడువాళ్ళ జ్యోతి, గానకోకిల కళానికేతన్ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమణ తనయుడు కార్తీక్, అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, టీవీ సూర్యం కొండలరావులు అందజేశారు.అవార్డుకు ఎంపిక చేసిన అద్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గానకోకిల కళానికేతన్ బృందానికి అంజనశ్రీ తల్లిదండ్రులు బొమ్మకంటి నాగరాజు-గౌతమిలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూట్యూబ్ స్టార్స్ పుష్ప2 సింగర్ లక్ష్మి, ఓ పిల్లగా వెంకటేష్ ఫేమ్ పూజ నాగేశ్వర్, లాస్య స్మైలీ తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ అల్లరి ముక్కుల దాడిలో గాయపడిన బిజెపి నేతను పరామర్శించిన బిజెపి శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బిజెపి రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ అల్లరి మూకలు దాడి చేయడం వల్ల ఈ దాడిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తోపులాటలో రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్ లకు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, వీరమల్ల కేశవరావు, మల్లాపురం మణి భూషణ్, దానబోయిన నర్సింగ్ రావులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు సబబు కాదని హెచ్చరించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి కార్యాలయాల పైన దాడి చేయడం ఒక పిరికిపంద చర్యగా భావిస్తున్నాం అన్నారు.



## ఘనంగా గిరి సుధాకర్ రావు జన్మదిన వేడుకలు...

### శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఆర్.ఎస్ నేత గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల రామకృష్ణ స్ట్రీట్ కు చెందిన నాయకులు గిరి సుధాకర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు శాలువా కప్పి గిరి సుధాకర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జె.పురేందర్ రెడ్డి, రామచంద్రరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఓరుగల్లు బీసీ పోరు గర్జణ ను విజయవంతం చేయండి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

హనుమకొండ ఈనెల 19న వరంగల్ లో బీసీ మేధావుల పోరం ఆధ్వర్యంలో జరిగే ఓరుగల్లు బీసీ పోరు గర్జనను విజయవంతం చేయాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్ ఆర్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్, ఎస్ ఎస్ బి ఎం జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్ కుమార్ లు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ జనాభాలో 60 శాతంకు పైగా ఉన్న బీసీ కులాలకు ప్రాధాన్యత కల్పించకుండా అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, దేశవ్యాప్తంగా సమగ్ర జనగణన లో కుల గణను చేపట్టి జనాభా దామాష ప్రకారం రాజ్యాధికారంలో బీసీలకు వాటా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బి ఎల్ ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఐతం నగేష్, నాయకులు పోలేపాక మల్లేశం, తోట జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ పోలీసుల అవగాహనా సదస్సు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఎల్లంబజార్ లోని ఇస్లామియా హైస్కూల్ లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించరూ. ఈ సదాస్సు లో ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి వివరిస్తూ విద్యార్థుల కుటుంబ సభ్యులు టూవీలర్ వాహనాలపై వెళుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లకూడదని, వెహికల్ సంబంధించి డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, మైనర్లు ఉంటే డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, డ్రైవింగ్ చేయడానికి లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాదకరంగా రాష్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని చెప్పి, ఇట్టి విషయాలు కూడా మీ పేరెంట్స్ తో డిస్కస్ చేయాలని హెల్మెట్ పెట్టుకుంటేనే స్కూల్ కి తీసుకెళ్లాలని విద్యార్థులకు వివరించరూ. కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సిఐతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రానా ఫీరుదౌజ్, కరస్పాండెంట్ అంజాద్ అలీ,సర్దార్ అలీ, రమేష్, ఆసిఫ్ లు పాల్గొన్నారు.




# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీజీ అభిలాష బిస్త్ ఐపియస్.

### మాదకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ బ్రాంచ్ ద్వారా సత్:ఫలితాలు..

### సిబ్బంది కొరత ఉన్నపట్టికి సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుంది: డీజీ శ్రీమతి అభిలాష బిస్త్ ఐపియస్.

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వార్షిక తనిఖీలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్ ఐపియస్. ఆదేశానుసారం ఈ రోజు తేది: 08.01.2025 నాడు, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన డీజీ శ్రీమతి అభిలాష బిస్త్ ఐపియస్. కి పుష్ప గుచ్చం అందించి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ , అనంతరం డీజీ పోలీసుల వందనం స్వీకరించారు. పరేడ్ గ్రౌండ్ నందు సిబ్బంది పరేడ్, టర్న్ అవుట్ మరియు మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మడ్ రిజర్వ్ కార్యాలయం, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ 5%o% రికార్డ్ లను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో సెక్షన్ సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బంది సర్వీస్ బుక్ ఆన్లైన్/ ఆఫ్ లైన్ మెయింటెనెన్స్ సక్రమంగా ఉండాలని అన్నారు. పోలీస్ సిబ్బంది రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని అన్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గత సంవత్సరంలో జరిగిన క్రైమ్స్, నేరాల నివృత్తికి జిల్లా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన %హా-ఛ్ఘుఎ%, ట్రాఫిక్ రద్దీ నివారణకు తీసుకున్న చర్యల గురించి డీజీ కి వివరించారు. అనంతరం డీజీ అభిలాష బిస్త్ ఐపియస్. మాట్లాడుతూ.. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం



మంచి ఫలితాలను తీసుకురాడం జరిగిందని, జిల్లా పోలీసుల పని తీరును అభినందించారు. గత సంవత్సరం భర్తీ అయిన పోలీసు కానిస్టేబుల్స్ తో సిబ్బంది జీరాట తీరిందని అన్నారు. మహిళా సిబ్బంది అన్నీ రకాల విధులను నిర్వహించడానికి సిద్దంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఏ ఒక్కరూ తప్పు చేసిన మొత్తం పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. సిబ్బంది హెల్త్ విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్-%××% ఐజి వి.సత్యనారాయణ ఐపియస్, అదనపు ఎస్పి (అడ్మిన్) ఎ.సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

## నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి బాలానగర్,అల్లాపూర్ డివిజన్లో స్థానిక సమస్యలపై విస్తృత పర్యటన...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

దీర్ఘకాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రమేష్, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ లు బుధవారం నియోజకవర్గ పరిధిలోని బాలనగర్, అల్లాపూర్ డివిజన్ల లో విస్తృతంగా పర్యటించారు. వీరికి స్థానిక ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను వారు ఆదేశించారు. ముందుగా మేయర్ బాలానగర్లోని నాలాను పరిశీలించారు. రెండు బస్తీల మధ్య ఉండే ఈ నాలాకు రిటైనింగ్ వాల్ కట్టడంతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరారు. అనంతరం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సప్తర్ నగర్ యూసుఫ్ నగర్ రాజీవ్ గాంధీ నగర్ బస్తీల్లో పర్యటించారు. ఇక్కడి నాలాకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ లేకపోవడంతో వరదలు వచ్చిన సమయంలో బస్తీలు మునిగి పోతున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలపైన స్థానికులు మేయర్ కు, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు వీటిని తొలగించాలని కోరారు. దోమల బెడద అధికంగా ఉందని ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.



## గుంతపల్లి లో 440 కుటుంబాలకు గాను సంక్రాంతి కానుకగా, 23 రకాల సరుకులు వంట సామాగ్రి పంపిణీ

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

సంగారెడ్డి నియోజకవర్గం యువ నాయకులు గత కొన్ని సంవత్సరాలుగా ఆయన సొంత నిధులతో కుల మతాలకతీతంగా వచ్చే పండుగలకు గుంతపల్లి గ్రామాలతో పాటు కొండాపూర్ మండలంలో గ్రామాల వారు కూడా తోచిన సహాయం అందించి ఆపదలో ఆదుకుంటున్నటువంటి అనంత్ రెడ్డి గారికి కొండాపూర్ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇలాంటి నాయకుడికి రాబోవు రోజుల్లో రాజకీయంగా ఉన్నతమైనటువంటి అవకాశాలు కలగజేయాలని కోరుకుంటున్నారు. అదేవిధంగా భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు కలగజేయాలని భగవంతుని వేడుకుంటున్నారు. గతంలో కరోనా వ్యాధి సమయంలో కూడా మండలంలోని గ్రామాల్లో తోచిన సహాయ సహకారంలో సొంత నిధులతో చేయడం జరిగింది. విద్యార్థులకు అయితే నేమి వృద్ధులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, మహిళా మణులకు, యువకులకు, వివిధ పండుగలకు సంబంధించిన ఏర్పాట్లకు సంబంధించి, మరియు రైతులకు సంబంధించి, ఎంతోమందికి సొంత నిధులతో సహకారం చేసినటువంటి పడమటి అనంతరెడ్డి గారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈరోజు సొంత గ్రామాల గుంతపల్లి లో 440 కుటుంబాలకు గాను సంక్రాంతి కానుకగా, ఒక నిమిషం 23 రకాల సరుకులు వంట సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. పండుగ సంబంధించి వంట సామాగ్రిని గుంతపల్లి గ్రామ ప్రజలకు అందజేసినందుకు గృహాలు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటినాయకుడుఉన్నతమైనటువంటి స్థానానికి ఎదగాలని మంచి అవకాశాలు రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నారు.



## వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెంలోని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సర విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో చేపల పెంపకం మరియు ఉత్పత్తి యూనిట్లను సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామంలో నెల్లూరి శేషగిరి అనే రైతు సాగు చేస్తున్న వివిధ రకాల మిర్చి హైబ్రిడ్లను,టమాట హైబ్రిడ్లను మరియు బొప్పాయి పంట సాగు విధానాలను రైతులతో తెలుసుకున్నారు. దీనిలో భాగంగా మిర్చిని ఆశించే తెగుళ్లు మరియు పురుగులు అయిన జెమిని వైరస్, కాయకుళ్ళు మరియు నల్ల తామర పురుగులను గమనించి వాటికి యాజమాన్య పద్ధతులు గురించి చర్చించి తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా టమాటో లోని వివిధ తెగుళ్ళ మరియు పురుగులను మరియు మార్కెట్ కు అనుగుణంగా పంటలను సాగు చేయటం గురించి మెళకువలను తెలుసుకోవడం జరిగింది. బొప్పాయిలో మల్చింగ్ మరియు బిందు సేద్యపద్ధతుల గురించి వాటి ఖర్చు వివరాల గురించి తెలుసుకున్నారు. తరువాత విద్యార్థులు రఘునాధపాలెం చెరుకూరి గ్రామం లో సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్న తీగజాతి కూరగాయలు క్యాబేజీ,కాలీఫ్లవర్,బ్రకోలీ సాగు విధానాల్లోని మెళకువలను రైతులతో చర్చించి తెలుసుకోవడం జరిగింది. వ్యవసాయ విద్యార్థులు సూర్యతాండ గ్రామం లో రైతులు సాగు చేస్తున్న వివిధ కూరగాయల పెంపకం లో యజమాన్య పద్ధతులను తెలుసుకోవడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శనలో కళాశాల అసోసియేట్ డీన్ డా. హేమంత్ కుమార్,కళాశాల బోధన సిబ్బంధి డా.నాగాంజలి,డా.మధుసూధన్ రెడ్డి,డా.రామ్ ప్రసాద్,డా.రెడ్డి ప్రియ,డా.దీపక్ రెడ్డి,డా.శిరీష,పాల్గొన్నారు. కూసుమంచి వ్యవసాయ అధికారి శ్రీమతి వాణి ,వ్యవసాయ విస్తారణ అధికారి రవీందర్,ఆదర్శ రైతు శ్రీ శేషగిరి శ్రీ రాణా ప్రతాప్ గారు,శ్రీ రామారావు గారు,వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.




## పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి నీటి, లైట్ల వసతి కల్పించాలి

### ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి డిమాండ్.

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి నీటి, లైట్ల వసతి కల్పించాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి డిమాండ్. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో సమస్య లను పరిశీలించిన ఫోరమ్ నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకి పోతిరెడ్డిపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలు, రెడ్డికాలనీ, విద్య నగర్, బ్యాంకు కాలనీ, 10,11,12 వార్డు లకు చెందిన ప్రజలు అంత్యక్రియలు చేయడానికి పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకు వస్తారని, ఇక్కడ కనీసం నీటి వసతి, చీకటి పడితే లైటింగ్ సదుపాయాలు లేవని, ఉన్న చేతి పంపు బోర్ చెడి పోయిందని, హైమాస్ లైట్ ఉన్న పని చేయడం లేదని వెంటనే అధికారులు, ప్రజా ప్రతి నిధులు స్పందించి పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి, అంత్యక్రియలకు వచ్చే వారికీ నీటి వసతి, లైటింగ్ సౌకర్యం, రోడ్డు వసతి కల్పించాలని ఫోరమ్ ఫర్ బెట్టర్ సంగారెడ్డి డిమాండ్ చేస్తుందని అన్నారు ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం, స్థానికులు మధు, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.





# కైత్లాపూర్ ఫోర్త్ ఫేస్‌లో రోడ్డు ఆక్రమణ...

## పట్టించుకోని హౌసింగ్, జిహెచ్ఎంసి అధికారులు..

ఎల్ఐజి కామన్ స్థలాల్లో వెలుస్తున్న వ్యాపార సముదాయాలు,

ఇబ్బంది పడుతున్న నివాసుతులు...వాహనదారులు

తక్షణమే చర్యలు తీసుకోవాలని నివాసితులు ఆందోళన

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీలో 4వ ఫేజ్‌లో ఎల్ఐజి కైత్లాపూర్ రోడ్డులో ఎల్ఐజి కామన్ స్థలాలను అక్రమించి వ్యాపార సముదాయాలుగా మార్చి వేస్తున్నారు. నిరుపేద మధ్యతరగతి వర్గాల కోసం గత 35 ఏళ్ల క్రితం అప్పటి ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఫోర్త్ ఫేస్‌లో ఎల్ఐజి గృహాలను నిర్మించి అతి తక్కువ ధరకు నిరుపేదలకు అప్పగించింది. ఒకనాడు ఇక్కడ ఉండడానికే ఇబ్బందికరంగా ఉండే ఈ ప్రాంతము జేఎన్టీయూ హైటెక్ సిటీ రోడ్డు, మూసాపేట కైత్లాపూర్ మీదుగా హైటెక్ సిటీకి వెళ్లడానికి రోడ్ల నిర్మాణం జరగడంతో ఈ ప్రాంతము వ్యాపార వాణిజ్య సముదాయంగా మారింది. దీంతో ఇక్కడ స్థలము విలువ వందల రెట్లు పెరగడంతో కబ్జాదారులు ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తున్నారు. ఇండ్ల మధ్యలో కొంత స్థలాన్ని అవసరాల కోసం వదిలిన స్థలాలను సైతం ఆక్రమించుకొని వ్యాపార వాణిజ్య సముదాయంగా మార్చి వేస్తున్నారు. ఎల్ఐసి గృహాల ముందు సెట్ బ్యాక్ గా వదిలిన కామన్ స్థలాలను సైతం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండే వారు దౌర్జన్యంగా దుకాణాలను ఏర్పాటు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా మూసాపేట కైత్లాపూర్ మీదుగా హైటెక్ సిటీ ఫ్లైఓవర్ వరకు గత కొద్దిరోజుల క్రితం జిహెచ్ఎంసి ఫోర్త్ ఫేస్ ఎల్ఐసి గృహాల పక్కనుంచి నిర్మించారు. దీంతో ఎల్ఐజి గృహాల దశతిరిగింది. ఇంకేముంది కొంతమంది గృహాల ముందు సెట్ బ్యాక్ గా, కామన్ అవసరాల కోసం ఉంచిన స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ వ్యాపార సముదాయాలను అడ్డుకోవాల్సిన హౌసింగ్ బోర్డ్ అధికారులు గానీ జిహెచ్ఎంసి అధికారులు గాని పట్టించుకోకపోవడంతో రాజకీయ, ఆర్థిక అండదండలు కలిగిన వారిదే పై చేయిగా మారింది. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ఒకవైపుకు రోడ్డు కుచించకపోయి నిత్యం వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతుండగా మరోవైపు కాలుష్య



కారకమైన మిషనరీలను ఏర్పాటు చేసి స్థానికులను చుట్టుపక్కల ఉండే నివాసితులను ఇబ్బందులకు గురై అక్రమంగా వెలిసిన వ్యాపార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పలుమార్లు జిహెచ్ఎంసి హౌసింగ్ బోర్డ్ అధికారులను వేడుకుంటున్న ఫలితం ఉండడం లేదు. . . అయితే 144/1, 4వ ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కైత్లాపూర్ మెయిన్ రోడ్డులో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్ నిర్మించి షెట్టర్లను ఏర్పాటు చేసి కార్పెంటర్ దుకానం ఏర్పాటుచేసి అద్దెకు ఇచ్చి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. పక్కనే నివాసం ఉంటున్న కొంతమందికి ఈ కార్పెంటర్ దుకానం వలన దుమ్మి, ధూలి రావడంతో మా ఆరోగ్యాలు పాడవుతున్నాయని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ విషయంపై ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా అద్దెకు తీసుకున్న వారు వాగ్వాదానికి దిగి ఎదురు దాడి చేస్తున్నారని నివాసితులు తెలిపారు. ఈ విషయంపై హౌసింగ్ సొసైటీ అధికారులు గాని, జిహెచ్ఎంసి అధికారులు గాని స్పందించి వ్యాపార సముదాయాలను తొలగించి నివాసితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పి చైర్మన్ బాలయ్య

**సంగారెడ్డి జిల్లాతెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాదులోని నందినగర్ కేటీఆర్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ బాలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేటీఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషించాలని సూచించారు.



# కేపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం కేపీహెచ్బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొనడానికి 120 మంది పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేయడం జరిగింది.మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 4000 రూపాయలు, మూడో బహుమతి 3000 రూపాయలు, నాలుగో బహుమతి 2000 రూపాయలు, ఐదవ బహుమతి 1000 రూపాయలు గా నిర్ణయించి విజేతలకు అందజేశారు.పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మెరిసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొన్న వారికి కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకదూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# బి.ఆర్.ఎస్ నేత వెంకట్ నాయక్ తండ్రి దశదినకర్మలో పాల్గొన్న

## ఎర్రబెల్లి సతీష్ రావు....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకుడు వెంకట్ నాయక్ తండ్రి పెద్దకర్మ కార్యక్రమం ఇంద్ర హిల్స్ లోని వారి నివాసం వద్ద బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, కర్ణాటక రాజు, పెద్ద మున్నా, బలస్వామి, రాంరాజ్, ప్రదీప్, రాజు, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్ పేర్కొన్నారు....వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు మహ్మద్ శర్ఫోద్దీన్ అహ్మద్ పదవి విరమణ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింత సాయినాథ్ పాల్గొన్నారు...పదవి విరమణ చేసిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు మహ్మద్ శర్ఫోద్దీన్ అహ్మద్ ను చింత సాయినాథ్ గారు శాలువాతో సన్మానించి, పూలమలతో సత్కరించారు....కార్యక్రమంలో %వీజూా% విద్యాసాగర్, %వీ+% అన్వార్, మసూద్ ,షకీల్ తదితరులు పాల్గొన్నారు.




# భాగ్యనగర్ తండాలో ఆర్ డబ్ల్యూ ఎస్ నిర్లక్ష్యం:

17 నెలలుగా నానాటికీ పెరుగుతున్న గ్రామస్తుల కష్టాలు

ముత్యాలమ్మ గుడి బోరింగ్ లు అమర్చకుండా అధికారుల అనాసక్తత:

భక్తుల ఇబ్బందులు అధికం

**ఖమ్మం తెలుగు వెలుగు బ్యూరో**



17 నెలలుగా నిర్లక్ష్యమేనా? భాగ్యనగర్ తండా గ్రామస్తుల కష్టాలు చరమాంకంలో ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల ఉదాసీనత: భాగ్యనగర్ తండాలో నీటి కష్టాలతో గ్రామస్థుల పోరాటం బోరింగ్ లు మంజూరు చేసి వదిలేశారు: భక్తుల కష్టాలపై అధికారుల గమనించని చూపు భాగ్యనగర్ తండాలో ముత్యాలమ్మ గుడి వద్ద నీటి కొరత: గ్రామస్తుల విజ్ఞప్తి ఇంకా పట్టించుకోని అధికారులు%=ఔా% అధికారుల నిర్లక్ష్యానికి బలైన భక్తులు: ముత్యాలమ్మ గుడి వద్ద నీటి సమస్య పరిష్కారం ఎప్పుడో?17 నెలలుగా బోరింగ్ లు అమర్చని అధికారులు: ముత్యాలమ్మ గుడి భక్తుల ఆవేదన పీక్స్‌కుగ్రామస్థుల సమస్యలు పట్టించుకోని %=ఔా%: బోరింగ్ అమర్చడంలో నిర్లక్ష్యంపై ఆగ్రహం మంజూరు చేసిన బోరింగ్ లు నడుముగానే ఆగిపోయాయి: ముత్యాలమ్మ గుడి భక్తుల నీటి అవసరాలు ఎవరు తీర్చాలి?భాగ్యనగర్ తండా లో 8 వ వార్డు,9 వ వార్డు ,11 వ వార్డు లో 17 నెలల క్రితం అప్పటి ఎంపీపీ గారి నిధుల కింద ముత్యాలమ్మ గుడికి 3 బోరింగ్ మంజూరు చేయడం జరిగింది..బోరింగ్ వేసినప్పటి నుంచి ఈ రోజు వరకు బోరింగ్ అమార్చకుండా గ్రామస్తులకు కాంట్రాక్టర్ మరియు అధికారులు నానా నరకయాతన చూపిస్తున్నారు...ఇది తట్టుకోలేక గ్రామస్తులు కారేపల్లి ప్రజా పాలన లో ఒకసారి,ఖమ్మం లో కలెక్టర్ కార్యక్రమంలో జరిగే ప్రజా పాలన ఒక సారి తమ సమస్యలను అధికారులకు తెలిపగ ఇప్పటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు...గుడి కి వచ్చే భక్తులకు నీటి సదుపాయం లేకపోవడం తో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు...8 వ వార్డు లో ముత్యాలమ్మ గుడి నిర్మాణం జరుగుతుండటం తో నీళ్లు లేక గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ని వాడుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..గ్రామస్థులు స్థానిక %=ఔా ాాజు ,ణజు% కి ఫోన్ చేస్తుంటే సమాధానం చెప్పడం లేదు సంబంధిత కాంట్రాక్టర్ ఎన్నిసార్లు చెప్పినా వర్క్ కంప్లీట్ చేసే ప్రయత్నం చేయట్లేదు ఇప్పటికైనా ఈ మూడు బోర్ల వరకు కంప్లీట్ చేయాలని భాగ్యనగర్ తండా ప్రజలు కోరుతున్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య ను పరిష్కరించాలని కోరారు



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తా...

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు కృతజ్ఞతలు...

గంగుల అంజలి యాదవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్తాననీ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ పేర్కొన్నారు.నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమించిన గౌరవనీయులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి, జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబకి, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుకి హృదయపూర్వక ధన్యవాదాలు గంగుల తెలియజేసారు. ఈ సందర్భంగా గంగుల అంజలి యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో, నిబద్ధతతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఇదే స్థాయిలో తాము కష్టపడి చేస్తామని, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్తు, ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని, ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అంజలి యాదవ్ అన్నారు.



# తాళ్లపల్లి చిన్న భద్రయ్య కు విప్లవ జోహార్లు

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకుడు

కామ్రేడ్ తాళ్ల పల్లి చిన్న భద్రయ్యకు విప్లవ జోహార్లు.

**తెలుగు వెలుగు కూసుమంచి**

తెలంగాణ సాయుధ రైతంగ పోరాట ఉద్యమ నాయకుడు కామ్రేడ్ రాయల వెంకట్ నారాయణ గారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలో అనేక నిర్బంధాలు కేసులను పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బిసరాజు పల్లి గ్రామ సీనియర్ నాయకుడు కామ్రేడ్ తాళ్లపల్లి చిన్న భద్రయ్య ఈ రోజు అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు మరణ వార్త తెలుసుకున్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద) ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ కమ్మ కోమటి నాగేశ్వరరావు భద్రయ్య భౌతిక గాయం పై ఎర్ర జెండా కప్పి నివాళు లర్పిస్తూ వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం బిసరాస్పల్లి గ్రామంలో నిరుపేదలకు కూడు గుడ్డ గూడు కావాలని అమరుడు ఆనాటి సర్పంచి కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు తో కలిసి తన సొంత గ్రామమైన బిసరాస్ పల్లి అభివృద్ధి పదంలో నడవడానికి ఎంతో కృషి చేసిన భద్రన్న మరణం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరంలోటని. సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. భద్రన్న జీవితమంతా ఎర్రజెండా కోసమే తాను నమ్మిన సిద్ధాంతాన్ని తూచా తప్పకుండా నిబద్ధతతో క్రమశిక్షణతో దృఢ సంకల్పంతో పట్టుదలతో పార్టీ ఏ పిలుపు ఇచ్చిన అమలు చేసేవాడని నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. పార్టీ పాలేరు డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్. మాసు లైన్ ( ప్రజాపంద) మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. డివిజన్ నాయకులు బానోతు శంకర్. పార్టీ గ్రామ కార్యదర్శి తాళ్లపల్లి నర్సయ్య. తాళ్లపల్లి వెంకన్న. నరేష్. చెరుకుపల్లి బిక్షం. చెరుకుపల్లి ముత్తమ్మ. తాళ్లపల్లి వీరస్వామి. తాళ్లపల్లి రవి తదితరులు



# కేపిహెచ్ బిలో ముగ్గుల పోటీలు.

**కూకట్పల్లి (తెలుగు వెలుగు ప్రతినిధి) జనవరి 8**

కెపిహెచ్ బి కాలనీ నాలుగో ఫేస్ లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కేపీహెచ్ బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అధ్యక్షులు, రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో బుధవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో 120 మంది మహిళలు పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేశారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఐదుగురికి బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి 5000 రూపాయలు,రెండవ బహుమతి 4000 రూపాయలు,మూడో బహుమతి 3000 రూపాయలు, నాలుగో బహుమతి 2000 రూపాయలు, ఐదవ బహుమతి 1000 రూపాయలు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు పాల్గొన్న మహిళలకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకడూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ డివిజన్ అభివృద్ధి విషయంలో సహకరించాలి...

## అభివృద్ధే మాకు ముఖ్యం...

## మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ,కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేంతవరకు బాలానగర్ ప్రాంతవాసులు ఫతేనగర్ డివిజన్ కు సంబంధించిన హిందూ స్మశాన వాటికలోకి వెళ్లడానికి రోడ్డు మధ్యలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా అక్కడ మనుషుల రాకపోకలకు డివైడర్ గేట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. పక్కనే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రీనర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. సాయి నగర్ నుండి బొజ్జయి కళ్యాణ మండపం వరకు ఆసంపూర్తిగా మిగిలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ బెడ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య ,డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్,సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్,పులి శివకుమార్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్,ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్,బందీగా బలనర్సింహ, మాదరి శ్రీనివాస్,ముక్తార్ అహ్మద్,కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్,రవిగౌడ్, కుమార్,సదాగౌడ్ మరియు వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాల ఆవరణ,తరగతులను శుభ్రంగా ఉంచాలి.

## -ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఈరోజు సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి మరియు గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల యొక్క తరగతి గదులు, పాఠశాల ఆవరణ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ఉన్నందున వారి యొక్క సహకారం తీసుకొని పాఠశాలను మరియు తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా తరగతి వారీగా ప్రాథమిక స్థాయిలో రావలసిన సామర్థ్యాలను అందరు విద్యార్థులకు వచ్చే విధంగా చూడాలి తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం భానుప్రకాష్,టీచర్ సుజాత,సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.






# దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం:

## దివ్యాంగుల జాబ్ మేళా ను ప్రారంభించిన

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .

**సంగారెడ్డి, జనవరి 08:-**
**తెలుగు వెలుగు ప్రతినిధి**



జిల్లాలోని దివ్యాంగులకు ప్రైవేట్ సెక్టార్ లో ఉద్యోగాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు బుధవారం జిల్లాలోని దివ్యాంగుల కు ఉపాధి కల్పించడం కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు . .ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఉపాధి కల్పనా శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో జిల్లాలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు ప్రైవేట్ సెక్టార్ కంపెనీలలో వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు సాధారణ పౌరుల వలె మెరుగైన జీవితం గడపడం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జాబ్ మేళాలు సుమారు 200 ఉద్యోగాలను 32 కంపెనీలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. జాబ్ మేళాకు సుమారు 156 మంది దివ్యాంగులు హాజరయ్యారని, షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు 57, ఎనిమిది మంది అభ్యర్థులకు నియామకం పత్రాలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు ఐదువేల వరకు వివిధ రకాల కంపెనీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో నిర్వహించే జాబ్ మేళాకు జిల్లాలోని అన్ని కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడనున్నట్లు తద్వారా ఎక్కువమంది దివ్యాంగులకు ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ సమయంలో జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అనిల్ కుమార్జి,ల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారి లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యూత్ ఫర్ జాబ్స్ మేనేజర్ అశ్విన్ , వివిధ కంపెనిల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# క్రికెట్ పోటీలు ప్రారంభించిన

## మాజీ ఎంపీపీ శ్రీనివాస్

**తెలుగు వెలుగు కూసుమంచి**

గట్టుసింగారం గ్రామ సమీపంలో సత్ శ్రీ గుడివాళీ భవాని సీజన్-2 పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టౌర్నమెంట్ పోటీలను ప్రారంభించిన కూసుమంచి మండల మాజీ ఎంపిపి బాణోత్ శ్రీనివాస్ నాయక్ గారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను ప్రోత్సహించడం సంతోషకరం అన్నారు. టౌర్నమెంట్ లో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని అని సూచించారు.



# కరీంనగర్ -వరంగల్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**కరీంనగర్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**
**కరీంనగర్ జిల్లా: జనవరి 08**

కరీంనగర్ జిల్లాలో ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హుజురాబాద్ మండలం మాందాడిపల్లిలో వరంగల్ %-% కరీంనగర్ జాతీయ రహదారిపై పొగ మంచుతో రోడ్డు కనిపించక అదుపుతప్పి లారీ చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ముందుగా పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని క్లీనర్ తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలించే క్రమంలో క్లీనరు మృతి చెందాడు. డ్రైవర్‌ను అతి కష్టం మీద స్థానికులు, ఫైర్ సిబ్బంది సహాయంతో బయటకు తీశారు. తీవ్రంగా గాయ పడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీ సులు పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది....



# సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి సందర్శన.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ గారు సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు.మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్దే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గారు , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ నాయకులు శివ నారాయణ కు నివాళులు అర్పించిన

## గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 8 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి మండల కేంద్రంలో డాక్టర్ శివ నారాయణ మంగళవారం రోడ్ ప్రమాదంలో మరణించారు.విషయం తెలిసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కిష్టగిరి గ్రామములో వారి స్వగృహం లో శివ నారాయణ పార్థీవ దేహానికి పూలమాలలు సమర్పించిన ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నందిమల్ల అశోక్ మాణిక్యం ధర్మా నాయక్ చిట్యాల రాము బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు పలువురికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించిన పెద్దమందడి మండలం బలిజేపల్లి, జంగమాయపల్లి పామ్ రెడ్డిపల్లి గ్రామాలలో నిరంజన్ రెడ్డి ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేసారు. ఇందులో పానుగంటి పెంటయ్య వడ్డే బాల్ చంద్రయ్య రాములు పాతిమా బేగం చిట్టెమ్మ,రాములు కుటుంబాలను పరామర్శించిన ధైర్యం గా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జయంతి మేడం,శేషివర్ధన్ రెడ్డి నందిమల్ల అశోక్ రఘువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ సురేష్, సత్యం, నరేష్,కార్తీక్,గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.





# పిఆర్టియు టిఎస్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

## జిల్లా పిఆర్టియు టిఎస్ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి - వంగ మహేందర్ రెడ్డి

తెలుగు వెలుగు నారాయణఖేడ్ ప్రతినిధి జనవరి 08

పిఆర్టియు నారాయణఖేడ్ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా వంగ మహేందర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్సీ భట్టాపురం మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి మరియు రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ వారు మాట్లాడుతూ అప్రెంటిస్ ఉపాధ్యాయులకు రెండు నొషనల్ ఇంక్రిమెంట్ మరియు మహిళా ఉపాధ్యాయురాలకు 180 రోజులు ప్రసూతి సెలవు ఇప్పించిన ఘనత పిఆర్టియుదే మరియు మన ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటడానికి పిఆర్టియు అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మన ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించుకోవాలని సమావేశంలో కోరినారు వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత మొదటి ప్రాధాన్యత సిపిఎస్ రద్దుకై పోరాటడానికి సిద్ధమని ప్రకటించారు మరియు ఇప్పుడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్నటువంటి అవకాశాలు అన్ని పిఆర్టియు సంఘం ఘనత అని వారు తెలియజేశారు అలాగే ట్రాన్సుర్ కౌన్సిలింగ్ విధానం పిఆర్టియు సాధించిందిని వారు తెలిపినరు ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి పెండింగ్ డిఏ బకాయిలను మరియు మంచి పిఆర్సి ఇప్పించడానికి పిఆర్టీయూ సంఘం మరియు ఎమ్మెల్సీ అభ్యర్థి బాధ్యతగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుని కొరకు మేము పోరాటం చేస్తానని వారు ఈ కార్యక్రమంలో తెలియజేసినారు నారాయణ ఖేడ్ డివిజన లో గల 2024 నూతన డీఎస్సీ ద్వారా వచ్చిన ఉపాధ్యాయులకు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 185 సర్వీస్ బుక్కులు పంపిణీ చేశామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి శ్రీ గుండు లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల మాణయ్య ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు గౌరవ అధ్యక్షులు తులసి రామ్ రాథోడ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీదేవి సింగ్ కిషోర్ హనుమయ్య మహేష్ గణపతి మల్లయ్య పుండ్లిక్ ప్రసన్నకుమార్ హమీద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగ్య నాయక్ పాండురంగారెడ్డి జిల్లా







ఉపాధ్యక్షులు చందుబట్ల నరసింహులు పిఆర్టియు సూర్యకాంత్ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు శివరాం నాయక్ రాజు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పైలెట్ ప్రాజెక్టుగా జిల్లా ఎంపిక

## అర్జీల స్వీకరణ సంక్రాంతి పండుగ తరువాత ప్రారంభం

### జిల్లా పాలనాధికారి రాజర్షి షా .

ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి



సీఎం ప్రజావాణి జిల్లా పైలెట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ఆర్జీలు స్వీకరించి ఆన్లైన్ చేసే డేటా ఆపరేటర్లు ఎంపీడీవో లకు రెండు రోజులపాటు నిర్వహించే ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి పాల్గొనీ కార్యక్రమం నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మిత్ర అధికారులు ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల పై వ్యవసాయం,రెవెన్యూ విద్యుత్,మిషన్ భగీరథ ,గ్రామీణాభివృద్ధి శాఖ లకు సంబంధించి, భూమాత తాగునీటి, పెన్షన్ ఆయా శాఖలకు సంబంధించి అన్ని అంశాలతో కూడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ వ్యవస్థను రూపొందించి అర్జిదారులు అందించే సమస్యను గురించి ఆన్లైన్ లో ఆ అంశాన్ని ఎంపిక చేసుకొని దరఖాస్తుదారునికి వెంటనే రసీదు ఇవ్వడం జరుగుతుందని సంబంధిత అధికారికి పార్వడ్ చేసి సమస్య ఏ స్థాయి లో ఉందో తెలిపేలా సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందన్నారు సంక్రాంతి తరువాత అర్జీల స్వీకరణ ప్రారంభించడం జరుగుతుంది అన్నారు.శిక్షణలో ఉదయం, సాయంత్రం శేషన్స్ లో అవగాహనచేసుకొనిఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ ప్రాజెక్టు మద్దతుగా, స్టేట్ నోడల్ అధికారి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (%జ++%) నుండి సాంకేతిక సహాయంతో, సమర్థవంతమైన ఫిర్యాదుల నిర్వహణ కోసం ఆన్లైన్ పోర్టల్ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని అందిస్తారని కిసాన్ మిత్ర, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్మెంట్, దేశ్పాండే ఫౌండేషన్, సఫర్ వంటి స్థానిక పౌర సమాజ సంస్థల సహకారంతో ఈ ప్రయోగాత్మక ప్రయోగం నిర్వహించబడుతోందని ఆన్నారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

తెలుగు వెలుగు కూసుమంచి

2025 %జ 106 ూ% ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలం నాయకన్ గూడెం వాసవి క్లబ్ కపుల్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. బుధవారం నేలకొండపల్లి వాసవి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకన్ గూడెం కపుల్స్ వాసవి క్లబ్ కమిటీ అధ్యక్షునిగా వరగాని లక్ష్మీనారాయణ క్లబ్ సెక్రటరీగా కొండ సతీష్ బాబు కోశాధికారిగా కారం శెట్టి లక్ష్మీనారాయణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కుల అధ్యక్షుడు వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అవసరమైన సహాయం అందజేస్తుందని అనేక సేవా కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరిహనుమంతరావు జిల్లా మాజీ వాసవి క్లబ్ గవర్నర్ జిల్లా జగన్మోహన్ రావు జిల్లా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ మాసెట్టి వరప్రసాద్ జిల్లా వాసవి క్లబ్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా రీజినల్ చైర్మన్ లు కొత్త రమేష్ మరియు తెల్లాకుల అశోక్ జిల్లా వాసవి క్లబ్ నాయకులు జిల్లా వాసవి క్లబ్ నాయకులు బూర్లే వేలాద్రి నరసింహారావు కందిబండ జయప్రకాష్ కారం శెట్టి వెంకటేశ్వరరావు బచ్చు అంజిబాబు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఓలేటి బాబురావు రీజనల్ చైర్మన్ కందిబండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు





# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...

తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి

కూకట్పల్లికి చెందిన కట్లా వెంకన్న ఆహ్వానం మేరకు బుధవారం వివేకానంద నగర్ కాలనిలో నిర్వహించిన వారి నూతన గృహప్రవేశ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పూజ కార్యక్రమంలో పాల్గొని వెంకన్న మరియు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు వేడుకలో పాల్గొన్న బంధుమిత్రులను అందరినీ ఎంతో ఆప్యాయతగా పలకరించారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

బుధవారం పెద్ద శంకరంపేట కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సంక్రాంతి స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని వివిధ పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి వెంకటేశం జ్యోతి ప్రజ్వలన చేసి ముగ్గుల పోటీలను ప్రారంబించారు.. పోటీలు అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.. మండల విద్యాధికారి డి వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.. అనంతరం ఏబీవీపీ బాధ్యులు దినేష్ మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థుల యొక్క సమస్యల పరిష్కారానికి పోరాటాల తో పాటు సంక్రాంతి ముగ్గుల పోటీని నిర్వహించి విద్యార్థుల్లో సంస్కృతిక విలువలను పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విట్టల్.. వీరప్ప.. సీతారామరావు దేశ్పాండే.. పాత్రికేయులు సర్వేశ్వర్.. సతీష్ గౌడ్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు..





# జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

తెలుగు వెలుగు ఖమ్మం స్టాపర్

మనసున్న మారాజు కందాళ ఉపేందర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ గౌ" శ్రీ" తాతా మధుగారు మరియు మాజీ ఎమ్మెల్యే గౌ" శ్రీ" సండ్ర వెంకట వీరయ్య గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు , బెల్లం వేణుగోపాల్, పున్నం బ్రహ్మయ్య , భాష బోయిన వీరన్న,వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నాగుబండి శ్రీనివాసరావు మాజీ జడ్పీటీసీ ఎండ్లపల్లి వరప్రసాద్ ,మల్లేడి వెంకన్న ,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ బీసీ సెల్ నూకల మల్లయ్య మాజీ ఎంపిటిసి బజ్జూరి రామిరెడ్డి, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు రమేష్ ,యల్లయ్య, వేంకులు, సంగయ్య, బాణాల చారి దాసరి వెంకన్న, ఉపేంద్ర చారి, రామ్మూర్తి, వడ్త్యా సైదులు, పడిశాల గోపి,ఉపయ్య,ఉదయ్, కొలిసేటి శీను, కాసాని ఉపేందర్, అప్పల అంజయ్య వడ్త్యా రాజేష్, మోహన్, భీముడు, మాజీ ఎంపిటిసి దోనకొండ వీరయ్య నాలుగు మండలాల నాయకులు అభిమానులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ఐ సి డి ఎస్, సిడిపిఓ ఆధ్వర్యంలో అన్నప్రాసనలు, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం,....

తెలుగు వెలుగు .ప్రతినిధి. రాయికల్. జనవరి 8.

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున ఐసిడిఎస్ సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నపాసాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ఐదు నెలల నుండి 9 నెలల గర్భిణీలకు శ్రీమంతాలు, ఆరు నెలల నిండిన పిల్లలకి అన్నప్రాసన మరియు రెండు సంవత్సరాల ఆరు నెలల పిల్లలకి అక్షరాభ్యాసం చేస్తూ, పిల్లలకి చలికాలంలో సీజనల్గా వచ్చి వ్యాధుల గురించి మరియు పిల్లలను వెచ్చదనం గా ఉంచాలని ప్రతిరోజు వేడివేడిగా ఆహారం వండుకొని తినాలని చల్లటి పదార్థాలను తీసుకోవద్దని మరియు మన ఇంటి చుట్టుప్రక్కల శుభ్రంగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో నుండి బయటకు వెళ్లి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులు కడుకోవాలని సీజన్లో దొరికే ఆహార పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని ఆకుపచ్చ రంగులో ఉన్న కాయగూరలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని మరియు వీలైనంత వరకు మాంసకృత్తులు తక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు అయోడిన్ ఉప్పుని వాడాలని నువ్వులు బెల్లము కొబ్బరి పల్లీలు ప్రతి గర్భిణీ బాలింత మరియు కిషోర్ బాలికలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని మరియు ప్రతి నెల గర్భిణీ బాలింత సున్నా నుండి ఆరు సంవత్సరాల పిల్లలు ప్రతి నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు పిల్లల బరువులు పొడవులు చూయించుకొని పిల్లలు వయసుకు సరిపడ పొడవు బరువు ఉన్నారా లేదా తెలుసుకొని తక్కువ బరువులో ఉంటే పిల్లలకి హాస్పటల్ చెకప్ లు వాళ్ళకి తగిన జాగ్రత్తలు సూచనలు అందుకోవాలని అంగన్వాడీ లో ఉండవలసిన పిల్లలు ప్రైవేట్ స్కూల్ కి పంపకుండా అంగన్వాడిలో అందే సేవలు అందుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి %ను% ప్రేమల, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం లు భాగ్యలక్ష్మి , రజిత, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి రాణి, మరియు ఉపాధ్యాయులు గ్రామ పంచాయితీ సెక్రెటరీ టి. రాజేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు



# మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా అవుసుల భవాని

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా పెద్ద శంకరంపేట చెందిన అవుసుల భవాని నియామకం అయినట్లు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ నాయకురాలు అల్కాలాంబ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావులు నియమాక పత్రాన్ని మెయిల్ ద్వారా అందజేశారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆశీర్వాదంతో, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. పెద్ద శంకరంపేటలో కాంగ్రెస్ పార్టీలో మహిళల సభ్యత్వం ఎక్కువగా ఇవ్వడం వలన జిల్లా అధ్యక్షురాలిగా పోస్ట్ వచ్చిందన్నారు. హైదరాబాదులో మెదక్ ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ సెట్ కార్ ను శాలువాలు పూలమాలతో అవుసుల భవాని సన్మానించారు. కాగా మండల కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు రాజేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు జనార్ధన్, నరసింహా చారి, సత్యం హరికిషన్, సంగమేశ్వర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.




# ఇంటి ముందు రోడ్డుపై చెత్త వేయకండి:

## ప్రజలకు కమిషనర్ సూచన

**తెలుగు వెలుగు జనవరి 8 శంకర్‌పల్లి**

ప్రతి ఒక్కరు ఇంటి ముందు రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకండని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 15వ వార్డులో కమిషనర్ ఇంటింటికి తిరుగుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. మున్సిపాల్టీ నుండి వచ్చే ఆటోలలోనే చెత్తను వేయాలని కోరారు. ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.



# శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ను అభినందించిన

## జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**తెలుగు వెలుగు జనవరి 8 శంకర్‌పల్లి**

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ను అభినందించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను, కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ పరిధిలో ఈనెల 4,5 వ తేదీలలో జరిగిన ముస్లిం మైనార్టీల ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకుగాను అదనపు కలెక్టర్, కమిషనర్ ను అభినందించారు. రానున్న రోజులలో పట్టణంలో మంచి కార్యక్రమాలను చేయాలని కలెక్టర్ సూచించినట్టు కమిషనర్ తెలియజేశారు.



# మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

అనారోగ్యంతో మృతి చెందిన రుస్తుంపేట గుర్రాల మల్లేశం కుటుంబానికి పరామర్శించి తాజా ,మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో కొత్తపేట బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సారా శేఖర్ గౌడ్,అంతారం శేఖర్,తదితరులు ఉన్నారు,



# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## బి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరి వీరేశం

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

చాలీచాలని వేతనాలతో కాలం వెలదీస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని,ఇప్పటివరకు వారికి రావాల్సిన వేతనాలను ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందని బి. ఆర్. టి. యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరి వీరేశం డిమాండ్ చేశారు. ఉన్నాడు బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఇంకా నాలుగు నెలల వేతనాలు రావాల్సిన అవసరం ఉంది అని వారు గుర్తు చేశారు,అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామపంచాయతీ కార్మికులే ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఈ విషయాన్ని అధికార యంత్రాంగం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చిలివేరి వీరేశం అన్నారు. కుటుంబాలను పోషించలేక పంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి సిద్ధమవుతున్న వేళ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చాలా రాకపోవడం బాధాకరమని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రావాల్సిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు,అదేవిధంగా వారికి ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు,



# పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్.

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**



గ్రామాలలో అతి తక్కువ వేతనాలకు సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల కోసం ప్రభుత్వం అవలంబిస్తున్న మల్టి పర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ సిబ్బందికి గత 5,6 నెలలగా వేతనాలు రావడం లేదని, తమ డిమాండ్లను నేరవేర్చాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి బుధవారం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, 51 జివోను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే అనేక రకాలుగా ఉద్యమాలు చేసి టోకేన్ సమ్మెకు కూడ దిగామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఈనెల 10వ తేదీ తర్వాత ఎపుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. గత 5,6 నెలల నుండి వేతనాలు లేక కుటుంబ పోషణ భారమైందని, వేతనాలు లేక దసరా, దీపావళి పండుగలు జరుపుకోలేదని కనీసం రాబోయే సంక్రాంతి నాటికైనా పెండింగ్లో వేతనాలు ఇస్తే పండగను సంతోషంగా జరుపుకుంటారని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి శంకర్, బాలకృష్ణ ,వసంత ,స్వామి, అశోక్, వీరస్వామి ,సిద్ధమ్మ ,పద్మ తదితరులు పాల్గొన్నారు .

# శ్రీసాయి నర్సింగ్ హోమ్ ఆస్పత్రి ఎదుట బాధితుల ఆందోళన....

## వైద్యం సరిగా చేయకపోవడంతోనే తమ తండ్రి చనిపోయాడని మండిపాటు.

## ఆసుపత్రికి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన బాధితులు.

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

ఆసుపత్రిలో సమయానికి సరియైన వైద్యం అందించకపోవడంతోనే తమ తండ్రి చనిపోయారని ఆరోపిస్తూ హాస్పిటల్ ముందు బాధితులు ఆందోళన చేపట్టిన సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేటలో బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన బోయిని బిక్షపతి యాదవ్ ఈనెల 3న కొంత అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి పక్కనే గల శ్రీసాయి నర్సింగ్ హోమ్ లో చికిత్స చేయించుకోవడానికి వెల్లగా బిక్షపతికి వైద్యులు ఒకేసారి ఏడేనిమిది గోళీలు వేసి, మూడు, నాలుగు సెలైన్ బాటిల్లను ఎక్కించారని ఆరోపించారు. తర్వాత ఇంటికి వచ్చిన బిక్షపతి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో అదే రాత్రి కొంపల్లిలోని శిఖర ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి, బిక్షపతికి ఇచ్చిన మందులు, గోళీలు వికటించడం వల్లనే మరణించినట్లు వైద్యులు తెలిపారని బాధితులు మండిపడ్డారు. శ్రీసాయి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు మెరుగైన వైద్యం అందించి ఉంటే తమ తండ్రి బిక్షపతి మరణించేవాడు కాదని,సరియైన వైద్యం అందించకనే తమ తండ్రి ప్రాణాలు తీశారని మృతుని కుమారులు బోయిని మహేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సురేష్ యాదవ్ ఆరోపించారు. ఈవిషయమై శ్రీసాయి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజు మాట్లాడుతూ బిక్షపతికి మాఆసుపత్రిలో సరియైన వైద్యం అందించామని, అతని ఆరోగ్య పరిస్థితి బాగాలేదు హైదరాబాద్ సూపర్ స్పెషలిటీ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించిన బిక్షపతి కుటుంబసభ్యులు పట్టించుకోకుండా ఇంటికే తీసుకెళ్లారని, సమయానికి ఆయన్ని పెద్దాసుపత్రికి తీసుకెళ్లుంటే ప్రాణాలు పోయేవి కావని, ఇందులో మాతప్పేమి లేదని ఆయన స్పష్టం చేశారు.




# అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డ్ ప్రధానోత్సవ దరఖాస్తుల ఆహ్వానం...

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్.జనవరి 8 జనవరి 6:**



అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫులే 194 వ జయంతి మరియు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జాతీయస్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో గల సామాజిక సేవ చేసే దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి సకల మర్యాదలతో సన్మానం చేస్తూ వారిని రవీంద్ర భారతి, మెయిన్ హాల్, హైదరాబాద్ లో జనవరి 20 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ కు సంఘ సంస్కర్తలు, సినిమా నటులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కులవృత్తులు, టీవీ కళాకారులు, పండితులు, పురోహితులు, జ్యోతిష్కులు, మిమిక్రీ కళాకారులు, పర్యావరణవేత్తలు, దర్శకులు, ప్రొడ్యూసర్లు, ప్రొఫెసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గాయకులు, నాట్య మరియు స్టేజి కళాకారులు, స్టంట్ మరియు కరాటే మాస్టర్లు మరియు ఇతర అన్ని కళలు నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరికి మేము సకల మర్యాదలతో సన్మానం చేసి జాతీయస్థాయి పురస్కారం ఇచ్చుటకు నిర్ణయించినాము నిర్నిత ఫారం తగు డాక్యుమెంట్స్ తో జనవరి 12-01-2024వరకు నీ ఫోన్ నెంబర్ కు6302908528 కు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు.

# గంగాధర్ నాయక్ కు గాన కోకిల నంది పురస్కారం

**తెలుగు వెలుగు .ప్రతినిధి. రాయికల్. జనవరి .8.**

మండల్. వడ్డె లింగాపూర్ కి చెందిన ప్రజా రచయిత గాయకుడు గంగాధర్ నాయక్ కు గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో అందించిన నంది పురస్కారం లో భాగంగా సాంస్కృతిక విభాగంలో ఉత్తమ గాయకుడిగా నంది పురస్కారానికి ఎంపిక చేయగా మంగళవారం జగిత్యాల లోని టౌన్ హాల్ శుభమస్తు కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఆడువాళ్ళ జ్యోతి యూట్యూబ్ స్టార్స్ పుష్ప టు సింగర్ లక్ష్మి ఓ పిల్లగా వెంకటేష్ ఫేమ్ పూజ నాగేశ్వర్ మరియు లాస్య స్మైలీ గాన కోకిల కళానికేతన్ సభ్యులు మరియు అతిధుల చేతుల మీదుగా ఈ యొక్క నంది పురస్కారాన్ని అందించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఇతర రాష్ట్రాల్లో చూపిస్తూ జానపద సామాజిక ఉద్యమ రచయిత గాయకుడిగా రాణిస్తున్న సందర్భంగా ఈ యొక్క అవార్డును ఉత్తమ గాయకుడిగా ఎంపిక చేసి అందించడం జరిగింది. ఈ యొక్క అవార్డుకు ఎంపిక చేసినటువంటి ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గాన కోకిల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గంగాధర్ నాయక్ ఈ అవార్డు రావడం గొప్ప వరం అని మాట్లాడారు.




# మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

## మండల కాంగ్రెస్ నాయకులు.......

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుగగా, వేడుకలకు మండలంలోని మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ బానోత్ సోని రవినాయక్ మైనంపల్లి జన్మదిన వేడుకల సందర్భంగా బర్త్ డే కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఏఏఏ కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో.. ఏఏఏ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల నాయకులు మైనంపల్లి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగం విజయవెంకటేష్, కొడకంచి గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# డిపిఆర్ఓ చేతుల మీదగా 99టీవి నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 8 తెలుగు వెలుగు :**

వికారాబాద్ జిల్లా డిపిఆర్ఓ చెన్నమ్మ ఏపీఆర్ఓ ప్రభాకర్ చేతుల మీదుగా బుధవారం నాడు డిపిఆర్ఓ కార్యాలయంలో సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి చేతుల మీదగా వికారాబాద్ నియోజకవర్గ పాత్రికేయులు కృష్ణ సమక్షంలో 99 టీవీ న్యూస్ ఛానల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ చెన్నమ్మ మాట్లాడుతూ వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్న 99 టీవీ న్యూస్ ఛానల్ ప్రతి సంవత్సరం ప్రజల ఆదరణను పెంపొందించుకుంటూ పోతున్న మాదిరిగానే ఈ సంవత్సరం 2025 మీడియా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రజా ఆదరణతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ 99 టీవీ న్యూస్ ఛానల్ అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ముందుగా 99 టీవీ న్యూస్ ఛానల్ గురించి ప్రార్థించారు. 99 టీవీ న్యూస్ ఛానల్ రాబోవు రోజుల్లో మరింత ప్రజాదరణ పొందాలని మనస్ఫూర్తిగా దేవుని ఆరాధించారు.99 టీవీ న్యూస్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వివిధ పత్రికల పాత్రికేయులు ప్రశాంత్ కుమార్, కుమార్, జగదీష్ మరియు డి పి ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

## డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు

**గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం**

**రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం**

**ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి**

**ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ**

**ఇద్దరం కలసి ఎపి అభివృద్ధికి కృషి చేస్తాం**

**విశాఖ బహిరంగ సభలో సిఎంచంద్రబాబు**

**విశాఖపట్నం,జనవరి8 తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు పడిందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఎపిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అయితే గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎపి ఎంతగానో నష్టపోయిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విశాఖలో ప్రధాని సమక్షంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగిన సందర్భంగా జరిగిన సభలో సిఎంచంద్రబాబు మాట్లాడారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోదీ ప్రధానిగా ఉంటారు. దిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోదీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం' అని చంద్రబాబు వివరించారు. 'మోదీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు' అని చంద్రబాబు కొనియాడారు. అంతకుముందు ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన రోడ్ షో అదిరిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఎక్కడ లేని





ఉత్సాహం వస్తోందని చంద్రబాబు తెలిపారు. విశాఖ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున నమస్కారాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. సభకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రధాన మంత్రిపై ప్రజలు నమ్మకం చూపిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ ప్రజలకు మోదీపై నమ్మకం, విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా రూ.2.08,545 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి సంఘటన తన జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమెదటిసారిగా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..' విశాఖ రైల్వేజోన్ కల సాకారమైంది. రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాం. ఏడు రైల్వే ప్రాజెక్టులకు సైతం శంకుస్థాపనలు చేసుకున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు వస్తోంది. పూడిమడక దగ్గర ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు శంకుస్థాపన చేసుకున్నాం. ఏపీ చరిత్రలోనే ఇది నిలిచిపోయే రోజు. భవిష్యత్‌లోనూ మా కూటమి కొనసాగుతుంది. ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీఏనే. మేమంతా మోదీతోనే ఉంటాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ప్రజలకు దగ్గరైన వ్యక్తి మోదీ. మా కాంబినేషన్ ఎప్పటికీ ఉంటుంది. ప్రధానిగా మోదీ ఉంటారు. ప్రపంచం మెచ్చే నాయకుడు మోదీ. దేశం కోసం పనిచేసే నాయకుడు మోదీ' అని చెప్పారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, టీజీ భరత్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్‌ఎస్ ప్రసాద్

**కాకినాడ,జనవరి8తెలుగు వెలుగు:**

యుటిఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్‌ఎస్ ప్రసాద్ ఎన్నికయ్యారు. యుటిఎఫ్ 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు ఈనెల 5, 6, 7, 8 తేదీలలో కాకినాడలో పిఆర్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 20 వేలకు పైగా యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొన్నారు. ఆఖరి రోజు బుధవారం నిర్వహించిన ప్రతినిధుల సభలో యుటిఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్‌ఎస్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగం రక్షణే ధ్యేయంగా కదలాలని, దీనికోసం అంతా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో విద్యారంగం ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో నడుస్తూ శరవేగంగా కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు. దీని ఫలితంగా పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ? ఉపాధ్యాయులంతా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులను, ఉద్యోగ ఉపాధ్యాయులను పరిరక్షించుకోవడానికి భవిష్యత్తు ఉద్యమాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయులు సమైక్యంగా ఉండాలని కోరారు. పిల్లలను సాంకేతిక దృక్పథం వైపు నడిపించాలన్నారు. దేశ సమగ్రత, లౌకికతత్వం కాపాడుకోవడానికి శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే ఎపి యుటిఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నల్లి విశ్వనాథ్ ఎన్నికయ్యారు. సఖినేటిపల్లి మండలానికి చెందిన విశ్వనాద్ యుటిఎఫ్ మండల కార్యదర్శిగా, అధ్యక్షుడుగా, జిల్లా కార్యదర్శిగా, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శిగా అనేక సేవలు అందించారు. ఇటీవల జరిగిన యుటిఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ బలోపేతంకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం యుటిఎఫ్ పని చేస్తుందన్నారు.




# కింగ్‌ఫిషర్ బీర్ ప్రియులకు చేదువార్త

**హైదరాబాద్, జనవరి 8 తెలుగు వెలుగు:**

ఇది బీర్ ప్రియులకు పెద్ద షాక్.. ముఖ్యంగా కింగ్ ఫిసర్ బీర్‌ప్రేమికులకు మింగుడు పడదు. తెలంగాణకు కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ స్పష్టం చేసింది. తెలంగాణ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూబీఎల్ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ తెలిపింది. బీర్ల సరఫరా నిలిపివేతకు ఇది కూడా ఒక కారణమని కంపెనీ పేర్కొంది. తెలంగాణ నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. ఈ జాప్యం కూడా కంపెనీ నష్టాలకు కారణమైందని తెలిపింది. ఈ విషయాన్ని సెబీకి లేఖ ధ్వారా తెలిపింది. కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్లను నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ స్పష్టం చేసింది. నిజానికి తెలంగాణ రాష్ట్రంలో బీర్ల అమ్మకాలను పరిశీలిస్తే కింగ్ ఫిషర్ బ్రాండ్స్ 60 నుంచి 70 శాతం అధికంగా విక్రయం అవుతున్నట్లు తెలిపింది.




# విశాఖలో వామపక్షాల నిరసన ఉద్రిక్తం

**స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించవద్దంటూ నిరసన**

**ప్రధాని పర్యటన దృష్ట్యా అడ్డుకున్న పోలీసులు**

**విశాఖపట్టణం,జనవరి8 తెలుగు వెలుగు:**

విశాఖలో వామపక్షాలు చేపట్టిన నిరసన ఉద్రిక్తంగా మారింది. నేతలను పోలీసులు అరెస్టు చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకూడదని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విశాఖ జిల్లా మద్దిలపాలెం దగ్గర నిరసన చేపట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మే నిర్ణయాన్ని రద్దు చేయాలని, ఎ÷-లాంట్‌కు స్వంత గనులను కేటాయిస్తూ ప్రధాని మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులను పోలీసులు అడ్డగించడంతో తోపులాట జరిగింది. నిరసనకారులను బలవంతంగా లాక్కెళ్లిన పోలీసులు వ్యాన్‌లలో పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.గంగారావు, ఆర్కే ఎస్ వి కుమార్, పి.మణి, కృష్ణారావు, సిపిఐ నాయకులు పైడ్రాజు, విమల పాల్గొన్నారు. అయితే ప్రధాని పర్యటనను పురస్కరించుకుని గత రాత్రి నుండే విశాఖ, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా సిపిఎం, సిపిఐ నాయకులను గృహనిర్బంధాలు చేసి పోలీస్ స్టేషన్లలో కస్టడీలో ఉంచారు. ఈ అక్రమ అరెస్టులను సిపిఎం 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడి రాజు తీవ్రంగా ఖండించారు. మోడీకి దాసోహం అయ్యి విశాఖ స్టీల్ ప్లాంట్ కు కూటమి ప్రభుత్వం తీవ్ర ద్రోహం తలపెట్టిందని విమర్శించారు. ఆర్సీ లార్ మిట్టల్ కు దొడ్డిదారిన విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు కట్టబెట్టాలని కుట్ర చేస్తున్నారని, వెంటనే ఈ దుర్మార్గాన్ని ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో సిపిఎం 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్







బి.గంగా రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడి రాజు తో పాటు సిపిఎం నాయకులు మొత్తం 90 మందికి పైగా ఉన్నారు.

# అస్సాం బొగ్గుగనిలో చిక్కుకున్న 15 మంది కార్మికులు

## గని నుంచి ఒకరి మృతదేహం వెలికితీత

**న్యూఢిల్లీ, జనవరి 8 తెలుగు వెలుగు:**

అస్సాంలోని డిమా హసావోలోని బొగ్గు గని నుంచి ఓ మృతదేహాన్ని వెలికి తీశారు. రెండు రోజుల క్రితం ఆ గనిలోకి నీరు ప్రవేశించింది. దీంతో దాంట్లో సుమారు 15 మంది కార్మికులు చిక్కుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. నీటితో నిండిన గనిలోకి 21 పారా డ్రైవర్లు గాలింపు కోసం వెళ్లారు. గని దిగువ భాగం నుంచి ఓ మృతదేహాన్ని తీసుకువచ్చారు. నేవీ, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. విశాఖపట్టణంకు చెందిన డైవర్లు అక్కడకు చేరుకున్నారు. ఆపరేషన్‌కు ముందు రెక్కీ నిర్వహించి ఆ తర్వాత క్వారీలోకి ఎంటరయ్యారు. గని నుంచి నీటిని తొవ్వేందుకు ఎస్డీఆర్ఎఫ్ డీవాటర్ పంపులను తీసుకువస్తోంది. కుంభీగ్రామ్ నుంచి కూడా ఎంఐ17 హెలికాప్టర్ ద్వారా ఓఎన్జీసీ వాటర్ పైపులను తీసుకువస్తున్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డితో మాట్లాడినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. కోల్ ఇండియాకు చెందిన సిబ్బంది.. రెస్క్యూ ఆపరేషన్‌కు రానున్నట్లు మంత్రి తెలిపారు. క్వారీలో నీరు వంద ఫీట్లకు చేరుకున్నది. సుమారు 340 ఫీట్ల లోతులో ఉన్న క్వారీలో కార్మికులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. కార్మికుల పేర్లను కూడా రిలీజ్ చేశారు.అక్రమ రీతిలో గని నిర్వహిస్తున్నట్లు గుర్తించామని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. ఈ కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు. ఉమ్రాంగ్సో పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఎన్డీఆర్ఎఫ్ ఫస్ట్ బెటాలియన్ కమాండెంట్ హెచ్పీఎస్ ఖాన్‌దారి మాట్లాడుతూ.. నిన్న చాలాసార్లు కార్మికులను చేరుకునేందుకు ప్రయత్నించామని, కానీ తమ ప్రయత్నాలు ఫలించలేదన్నారు. జాయింట్ టీమ్ ఇవాళ గనిలోకి డైవ్‌చేసిందని, వాళ్లు ఓ బాడీని రికవరీ చేసినట్లు చెప్పారు. గనుల్లో డైవింగ్ చేయడం సులువైన అంశం కాదని, రాట్ హోల్స్ ఉన్నాయని, వాటి ఆధారంగా గాలింపు ఉంటుందని ఆయన తెలిపారు.వా



# సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

## క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ

**హైదరాబాద్,జనవరి8తెలుగు వెలుగు:**

సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పోర్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్ యూనివర్సిటీ, స్పోర్ట్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శు భ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.



# వ్యాపార దృష్టితో చూడొద్దు

## ప్రైవేట్ విద్యాసంస్థలకు మంత్రి పొన్నం హితవు

**హైదరాబాద్,జనవరి8తెలుగు వెలుగు:**

ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార దృష్టితో కాకుండా, భావి భారత పౌరులను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రైవేటు విద్యా సంస్థల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు సమాంతరంగా పనిచేసినపుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం విద్యార్థులు ప్రైవేటు సంస్థలల్లోనే చదువుతున్నారని, వ్యాపర దృష్టితో కాకుండా విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించేందుకు అందించేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్‌లో గొడ్డుకారం బాధాకరం : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 8 తెలుగు వెలుగు:**

మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని హాస్టల్‌లో విద్యార్థినులకు బ్రేక్‌ఫాస్ట్‌కు బదులు గొడ్డుకారం అన్నం పెట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ స్కూల్ పిల్లలకు పౌష్టికాహారం కింద ఉప్పు, కారం, బియ్యం.. ఈ అమానవీయ పరిస్థితిపై స్పందించగల జాతీయ లేదా ప్రాంతీయ మీడియాకు ఈ శీర్షికను సూచిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. హాస్టల్ విద్యార్థినులకు గొడ్డు కారంతో భోజనం పెట్టడంపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రియాంక గాంధీ 2019లో ఆమె చేసిన ప్రకటనను గుర్తు చేసుకుని తెలంగాణ విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలని సూచించారు. లేదా యూపీలో జరిగినప్పుడే దీన్ని జాతీయ సమస్యగా పరిగణిస్తారా? వేరే రాష్ట్రంలో జరిగిన అలాగే చూస్తారా అని నిలదీశారు. ఇది తెలంగాణ కాబట్టి ఉప్పు మాత్రమే కాకుండా.. ఉప్పుతో పాటు కారం కూడా ఉండటంతో వార్తకు స్పైసీనెస్ తగ్గిందా? లేదా సమస్య తీవ్రత తగ్గిందని భావిస్తున్నారా అని ప్రశ్నించారు.



# ఆ యూనివర్సిటీకి కళంకం తేవడం నాకు ఇష్టం లేదు : స్టాలిన్

**చెన్నై, జనవరి 8 తెలుగు వెలుగు:**

అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ అంశాన్ని అడ్డంపెట్టుకుని కొందరు సభ్యులు మాటిమాటికి అన్నా యూనివర్సిటీ పేరు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. యూనివర్సిటీలో విద్యార్థినిపై జరిగిన దారుణం ఎవరికీ ఆమోదయోగ్యం కాదని, అది దారుణమని వ్యాఖ్యానించారు. 'సభలో చాలామంది సభ్యులు ఒక యూనివర్సిటీ పేరును ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారు. కానీ నేను ఆ యూనివర్సిటీ పేరును ప్రస్తావించదల్చుకోలేదు. నేను ఆ పేరుకు కళంకం తేవాలనుకోవడం లేదు. ఎందుకంటే ఈ సభలో ఉన్నవారిలో చాలామందిని తయారు చేసింది ఆయనే. ఆ భావోద్వేగంతో నేను ఆ పేరును పక్కన పెడుతున్నా. చెన్నైలో విద్యార్థినిపై జరిగిన ఘటనను ఎవరూ ఆమోదించరు. విద్యార్థినిపై లైంగిక దాడి కరమైన చర్య' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'సభలోని సభ్యులంతా లైంగిక దాడి ఘటనపై మాట్లాడారు. ఒక్కరు తప్ప మిగతా అందరూ నిజమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని చెడుగా చూపించడమే ఆ ఒక్క సభ్యుడి పని. కానీ నేను ఒక్కటే చెబుతున్నా. మా ప్రభుత్వం బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుంది. నేరం జరిగిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయకపోయినా, అతడిని కాపాడే ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాన్ని నిందించవచ్చు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసినా, వేగంగా విచారణ చేయిస్తున్నా ప్రభుత్వాన్ని నిందించడమనేది రాజకీయ ప్రయోజనాల కోసమే' అని స్టాలిన్ ఆరోపించారు. అన్నా యూనివర్సిటీలో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థినిపై గణశేఖరన్ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు క్యాంపస్ భవనం వెనుకాల తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నిందితుడు చూశాడు. ఆమె స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఘటనపై విద్యార్థిని తన స్నేహితునితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటికి వచ్చింది. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.



# మహిళల శరీరంపై కామెంట్స్ చేస్తే అది లైంగిక వేధింపే : కేరళ హైకోర్టు

**కొచ్చి, జనవరి 8 తెలుగు వెలుగు:**

మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా.. అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని, ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు. కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది. అయితే ఐపీసీలోని సెక్షన్ 354ఏ, 509తో పాటు సెక్షన్ 120 కేరళ పోలీసు చట్టం ప్రకారం నిందితుడిపై తగిన ఆధారాలు ఉన్నట్లు హైకోర్టు తెలిపింది.




# నీరుగారుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం

## ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా తగ్గని పేదరికం

## కేంద్ర, రాష్ట్రాల తీరుతో మోసపోతున్న జనం

**న్యూఢిల్లీ,జనవరి8తెలుగు వెలుగు:**

ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం నీరుగారింది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా పేదరికం మాత్రం తగ్గడం లేదు. ఏటికేడు ఉచిత పథకాల రూపకల్పన దీనిని సూచిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో జనం మోసపోతున్నారు. పేదరికం పెరగడంతో రక్తహీనత, తల్లీబిడ్డల మరణాలు పెరిగిపోయాయి. దీంతో జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం మందికి సబ్సిడీ ధాన్యం అందివ్వాలని కేంద్రం నిర్ణయించింది. కరోనా సమయంలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 2020 జనవరి 1నుండి ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఇంత కాలంగా ఆహార ధాన్యాల సబ్సిడీ అందిస్తున్న పేదరికం, ఆకలి బాధలు తగ్గకపోగా పెరిగాయి. ప్రపంచ ఆకలి సూచికలో 156 దేశాల్లో మన దేశం 110వ స్థానంలో ఉంది. సార్వత్రిక ప్రజా పంపిణీ విధానం అమలు చేయడం దీనికి కీలక పరిష్కారం అని సూచనలు వస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ ప్రభుత్వం తమ వ్యాపార, కంపెనీల ప్రయోజనాల కోసం ఆహార పంటల సాగును తగ్గించి, వాణిజ్య పంటలను బలవంతాన అమలు చేయించారు. చరిత్రలో ఎన్నడూ ఎరగని ఆకలి, కరువులతో కోట్ల మంది భారతీయులు చనిపోయారు.

స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆహార పంటల అభివృద్ధికి కొన్ని చర్యలు చేపట్టినా, ప్రజల ఆకలి బాధలను తీర్చలేకపోయింది. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు 1960వ దశకంలో చైనా, పాకిస్తాన్‌లతో వచ్చిన యుద్ధాలు ఆహారధాన్యాల సమస్యను మరింత తీవ్రం చేశాయి. తిండిగింజల కొరత పెరిగింది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ఆవిర్భవించింది. 1964లో ఆహారధాన్యాల కమిటీని ఏర్పాటు చేసి ఒకవైపు ఆహారధాన్యాల ధరల పెరుగుదలను, అక్రమ నిల్వలను అరికట్టడం, మరోవైపు పేదలకు తక్కువ ధరకు ఆహారధాన్యాలు అందించడం ప్రారంభించారు. హరిత విప్లవం తర్వాత 1970-80 మధ్య గిరిజన ప్రాంత ప్రజలకు, క్రమంగా గ్రామ, పట్టణ పేదలకు విస్తరించారు. 1992 జూన్ నుండి పునరుద్ధరించబడిన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కరువు పీడిత ప్రాంతాలు, గిరిజన, ఎడారి ఉన్న 1775 ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. 1977 నుండి లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ఆహార ధాన్యాలు అందించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి కుటుంబానికి 20 కిలోల చొప్పున బియ్యం, పేదల్లో మరింత పేదరికంలో వున్న వారికి 2002 నుండి అంత్యోదయ అన్న యోజన పథకం ద్వారా కటుంబానికి 35 కిలోలు ఇచ్చారు. ఎన్.టి.రామరావు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన రేషన్ బియ్యం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ పథకాన్ని రద్దు చేయాలని ప్రయత్నించిన కాంగ్రెసు తర్వాతి కాలంలో రూపాయికే కిలో బియ్యం హామీ ఇవ్వాల్సి వచ్చింది. చంద్రబాబు ఈ బియ్యం పథకాన్ని కుదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. . వైసిపి పాలనలో ఇంటి వద్దకే బియ్యం అందించాల్సి వచ్చింది. ఇంత చేసినా



రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 54 శాతం మందికి మాత్రమే రేషన్ బియ్యం అందుతుంది. 2020 జనాభా ఆధారంగా చూస్తే 50 శాతం మందికి మాత్రమే అందుతుంది. బియ్యంతో పాటు, చక్కెర, కందిపప్పు, ఆయిల్, కిరోసిన్ లాంటి సరుకులు ఇవ్వాల్సి వుండగా బియ్యం మాత్రమే పంపిణీ అవుతుంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధితో జనం అల్లాడిపోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న పాలకులు పేదలకు అవసరమైన కనీస నిత్యావసర సరుకులను మాత్రం ప్రజా పంపిణీ ద్వారా అందించడం లేదు. లక్షల టన్నుల ధాన్యం భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో మగ్గిపోతున్న పేదలకు ఎందుకు పంచడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా పాలకుల తీరు మారలేదు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులను గట్టెక్కించే ప్రయత్నాలు చేయడం లేదు. దేశానికి సరిపడా తిండిగింజలు ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడం లేదు. దేశ ఆహార భద్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎఫ్‌సిఐ గోడౌన్లను మూసివేయడం లేదా ప్రైవేటీకరించడం ఈ ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది.గత 13 సంవత్సరాలుగా జనాభా లెక్కలు సేకరించకుండా 2011 లెక్కల ఆధారంగానే ప్రస్తుత ప్రజా పంపిణీ అమలు చేస్తున్నారు. ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు అంటూ ఈ పథకాన్ని కుదించడానికి అనేక ప్రయత్నాలు కేంద్రం చేస్తోంది. 2013-14లో ఆహార సబ్సిడీ కోసం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 0.8 శాతం ఖర్చు చేస్తుండగా, 2019-20లో 0.5 శాతానికి తగ్గించివేశారు. కరోనా సమయంలో అనివార్యంగా 2021-22లో 1.2 శాతానికి పెంచి ఆ తర్వాత 2023-24లో 0.7 శాతానికి తగ్గించివేశారు. ఎఫ్.సి.ఐ ద్వారా ఇస్తున్న సబ్సిడీకి 2021-22లో రూ.2,08,929 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ. 1,37,207 కోట్లు మాత్రమే కేటాయించింది. దీనివల్ల బియ్యం, గోధుమల సేకరణ తగ్గింది. 2015-16లో 342.18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించగా, 2022-23లో 434.83 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు. ఇదే కాలంలో గోధుమల సేకరణ 57 శాతం తగ్గింది. ఇవన్నీ సమీక్షించి పక్కాగా పథకాలను అమలు చేయాల్సిన సమయం ఇది.

# ప్రముఖ నటిపై లైంగిక వేధింపుల కేసులో వ్యాపారి అరెస్టు

**తిరువనంతపురం, జనవరి 8 తెలుగు వెలుగు:**

సినిమా నటి హనీ రోజ్‌ని లైంగికంగా వేధించిన కేసులో కేరళకు చెందిన ప్రముఖ నగల వ్యాపారి బాబీ చెమ్మనూం అరెస్టయ్యారు. నటి ఫిర్యాదు అనంతరం కేరళ సర్కారు ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ బుధవారం మధ్యాహ్నం బాబీ చెమ్మనూర్‌ను కస్టడీలోకి తీసుకుంది. హనీరోజ్ ఫిర్యాదు మేరకు కేరళ పోలీసులు ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. ఇవాళ వాయనాడ్‌లో ఆయనను అరెస్ట్ చేశారు. వ్యాపారి చెమ్మనూర్ అరెస్టుపై నటి హనీరోజ్ స్పందించారు. ఇది తనకు ఎంతో ప్రశాంతమైన రోజని అన్నారు. తాను ఈ విషయాన్ని సీఎం పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్లగానే వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. 2012లో వచ్చిన త్రివేండ్రమ్ లాడ్జి సినిమాతో మంచి గుర్తింపు సంపాదించిన హనీరోజ్.. ఇలాంటి మతిలేని మనుషుల గురించి తాను పెద్దగా పట్టించుకోనని, అయితే చెమ్మనూర్ మళ్లీమళ్లీ లైంగికంగా వేధించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పారు. నాలుగు నెలల క్రితం ఆయన తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిపారు. దాంతో తన కుటుంబం అంతా ఆవేదన చెందినదని చెప్పారు.





# లైంగిక దాడిపై స్టాలిన్ వ్యాఖ్యలు దురదుష్టకరం : పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8 తెలుగు వెలుగు:**




అన్నా యూనివర్సిటీలో లైంగిక దాడి ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలను అక్కడి బీజేపీ తప్పుపట్టింది. అసెంబ్లీలో సీఎం స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని తమిళనాడు బీజేపీ సహ ఇన్‌చార్జి సుధాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిందితుడు డీఎంకే సభ్యుడు కాదని, కేవలం డీఎంకే సానుభూతిపరుడు మాత్రమేనని సీఎం స్టాలిన్ చెప్పడం దారుణమని అన్నారు. అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు డీఎంకే సభ్యుడు కాదని, కేవలం డీఎంకే సానుభూతిపరుడు మాత్రమేనని సీఎం ఎలా చెప్పగలిగారని సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. నిందితుడు డీఎంకే సానుభూతిపరుడు కాబట్టే తాము ఘటనపై సీబీఐ దర్యాప్తు కోసం డిమాండ్ చేస్తున్నామని ఆయన చెప్పారు. ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయిస్తే అంతా సవ్యంగా ఉంటుందని అన్నారు. అన్నా యూనివర్సిటీ ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ నైతిక బాధ్యతతో స్పందిస్తారని తాము ఆశించామని, కానీ ఆయన స్పందన అందుకు విరుద్ధంగా ఉన్నదని సుధాకర్‌రెడ్డి విమర్శించారు. అన్నా వర్సిటీ అంశంపై సరిగా స్పందించకపోగా గవర్నర్‌పై విమర్శలకు దిగి.. అసలు విషయాన్ని మరుగున పడేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తాము లైంగిక దాడిపై సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్నామని, లేదంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు.

# కేరళ ఉత్సవాల్లో అపశృతి

## ఏనుగు బీభత్సం... 17 మందికి గాయాలు

**తిరువనంతపురం, జనవరి 8 తెలుగు వెలుగు:**

కేరళ రాష్ట్రంలో నిర్వహించిన ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. ఉత్సవాల కోసం తీసుకొచ్చిన ఏనుగుల్లో ఒకటి జనాలపైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 12:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మలప్పురంలోని బీపీ అంగడి వద్ద మంగళవారం రాత్రి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఏనుగులను తీసుకొచ్చారు. ఉత్సవాలు జరుగుతుండగా.. ఉన్నట్టుండి ఓ ఏనుగు బీభత్సం సృష్టించింది. పెద్ద పెద్దగా శబ్ధాలు చేస్తూ.. జనాల్లోకి దూసుకెళ్లింది. ఓ వ్యక్తిని తొండంతో ఎత్తి పక్కకు పడేసింది. ఈ ఘటనలో సదరు వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. ప్రస్తుతం అతడికి కొట్టకల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఏనుగు ఒక్కసారిగా బీభత్సం సృష్టించడంతో జాతరకు వచ్చిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు 17 మందికిపైగా గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని ఏనుగును బంధించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.



# అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

## ఆమె స్నేహితుడిని హత్య చేసేందుకు ప్లాన్.. పట్టుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, జనవరి 8 తెలుగు వెలుగు:**

ఒక వ్యక్తి అనుమానంతో భార్యను చంపాడు. శరీరాన్ని ముక్కలుగా నరికి పడేసేందుకు మృతదేహాన్ని దాచాడు. భార్య స్నేహితుడ్ని కూడా హత్య చేసేందుకు ప్లాన్ చేశాడు. అయితే దీనికి ముందే పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 26 ఏళ్ల దీపికా చౌహాన్ స్పాలో పనిచేస్తున్నది. ఆమె భర్త ధనరాజ్ బైక్ ట్యాక్సీ రైడర్. మద్యానికి బానిసైన అతడు తన సంపాదనను వ్యసనానికి ఖర్చు చేసేవాడు. దీంతో భార్య దీపిక తన సంపాదనతో ఇంటిని నడుతుపుతున్నది. కాగా భార్య స్నేహితుడితో ఆమెకు వివాహేతర సంబంధం ఉందని ధనరాజ్ అనుమానించాడు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 29న దీపికను హత్య చేశాడు. శరీరాన్ని ముక్కలుగా నరికి పడేసేందుకు మృతదేహాన్ని బెడ్ బాక్స్‌లో దాచాడు. ఆ తర్వాత అమృత్‌సర్ పారిపోయాడు. కొన్ని రోజుల తర్వాత ఢిల్లీకి తిరిగి వచ్చి భార్య స్నేహితుడ్ని కూడా హత్య చేయాలని ప్లాన్ చేశాడు. మరోవైపు హత్య జరిగిన ఐదు రోజుల తర్వాత జనవరి 3న జనక్‌పురిలోని ఇంటి నుంచి దీపిక మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న భర్త ధనరాజ్ కోసం వెతికారు. మొబైల్ ఫోన్ స్విచాఫ్‌లో ఉండటంతో అతడు ఎక్కడ ఉన్నాడో అన్నది గుర్తించలేకపోయారు. అయితే యూపీఐ పేమెంట్ ద్వారా అతడి ఆచూకీని పోలీసులు పసిగట్టారు. భార్య స్నేహితుడ్ని హత్య చేసేందుకు అమృత్‌సర్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన అతడ్ని మార్గమధ్యలో అరెస్ట్ చేశారు. అయితే నిందితుడికి గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని పోలీస్ అధికారి వెల్లడించారు.



# గౌతం అదానీపై అమెరికాలో విచారణ

**న్యూఢిల్లీ, జనవరి 8 తెలుగు వెలుగు:**

బిలియనీర్ గౌతం అదానీ, ఆయన కంపెనీలపై విచారణ చేపట్టేందుకు ఇటీవల అమెరికా సర్కారు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ముడుపులు చెల్లించిన కేసులో అమెరికా కోర్టు అదానీని నిలదీసింది. అయితే భారతీయ వ్యాపారిపై అమెరికా న్యాయశాఖ తీసుకున్న నిర్ణయాన్ని రిపబ్లికన్ నేత తప్పుపట్టారు. ఎంపిక చేసుకుని ఓ వ్యక్తిని టార్గెట్ చేయడం వల్ల.. భాగస్వామ్య దేశాలతో బంధాలు దెబ్బతింటాయని ఆ నేత పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అటార్నీ జనరల్ మెర్రిక్ బీ గార్లాండ్‌కు లేఖ రాశారు లాన్స్ గూడెన్. విదేశీ వ్యక్తులను ఎంచుకుని ఎందుకు టార్గెట్ చేస్తున్నారని న్యాయశాఖను డిమాండ్ చేశారాయన. అదానీ విచారణ వెనుక ఏదైనా లోగుట్టు ఉన్నాదా అని, దీని వెనుక జార్జ్ సోరస్ లాంటి వ్యక్తి ఉన్నారా అని రిపబ్లికన్ నేత ప్రశ్నించారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అమెరికాకు బలమైన భాగస్వామిగా ఇండియా ఉన్నదని, టార్గెట్ చేసి చర్యలు తీసుకోవడం వల్ల భాగస్వామ్య కూటమి దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. దేశంలోని చెడు వ్యక్తులను ముందుగా అమెరికా న్యాయశాఖ శిక్షించాలని, విదేశీ వ్యక్తులను కాదు అని గూడెన్ పేర్కొన్నారు. వందల కోట్ల డాలర్లు పెట్టుబడి పెటి, అమెరికన్ల కోసం లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నవారిని టార్గెట్ చేయడం వల్ల దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం జరుగుతుందని గూడెన్ తన లేఖలో తెలిపారు. ఒకవేళ అదానీపై ఆరోపణలు నిజమైనా, వాటిని నిరూపించినా, ఆ అంశంలో అమెరికా పాత్ర ఏముంటుందని గూడెన్ ప్రశ్నించారు. అదానీ సంస్థ భారత్‌లో అక్కడి అధికారులకు లంచాలు ఇచ్చిందని, ఓ భారతీయ కంపెనీ ఆ లావాదేవీలకు పాల్పడిందని, దీంట్లో అమెరికా వ్యక్తుల ప్రమేయం ఏమి ఉందని గూడెన్ తన లేఖలో తెలిపారు. అమెరికా వ్యక్తుల



ప్రమేయం లేనప్పుడు.. విదేశీ వ్యక్తులను విచారించేందుకు న్యాయశాఖ ఎందుకు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుందని ఆయన అడిగారు. అదానీ ముడుపుల కేసులో ఏ ఒక్క అమెరికా వ్యక్తి లేకపోవడం ఏంటని న్యాయశాఖను ప్రశ్నించారు. ఇండియాలో అవినీతి జరిగితే, అదానీపై అమెరికాలో కేసు ఎందుకు రిజిస్టర్ చేసినట్లు న్యాయశాఖను నిలదీశారు. మీరేమైనా ఇండియాలో న్యాయం కోసం వత్తిడి తెస్తున్నారా అని అడిగారు. ఈ కేసులో నిమగ్నమైన భారతీయ అధికారులను అమెరికాకు రప్పిస్తారా అని ప్రశ్నించారు. ఒకవేళ అవినీతి అధికారుల్ని అప్పగించేందుకు భారత్ నిరాకరిస్తే, అప్పుడు అమెరికా న్యాయశాఖ వద్ద ఉన్న ఆప్షన్ ఏంటని అడిగారు. అమెరికా, భారత్ మధ్య చిచ్చు పెట్టి, బైడెన్ సర్కారు అదానీ కేసును అంతర్జాతీయం చేయాలని చూస్తున్నదా అని రిపబ్లికన్ నేత గూడెన్ ప్రశ్నించారు.

# కేటీఆర్ లంచ్‌మోషన్ పిటిషన్‌కు కోర్టు అనుమతి

**హైదరాబాద్, జనవరి 8 తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతినిచ్చింది. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఈ నెల 9వ తేదీన విచారణకు రావాలని ఏసీబీ నిన్న నోటీసులు పంపించింది. అయితే ఈ విచారణకు లాయర్లతో హాజరయ్యేందుకు అనుమతించాలని కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌కు హైకోర్టు అంగీకరించింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతామని తెలిపింది. కాగా, ఫార్ములా ఈ-కార్ రేస్‌పై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టాలని కోరితే ముఖ్యమంత్రి ఎందుకు పారిపోయారని, రేవంత్‌రెడ్డికి దమ్ముంటే.. ఆయ న జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో మీడియా సమక్షంలో చర్చ పెడితే తాను రెడీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ఆ తర్వాత ఏసీబీ విచారణకైనా, ఈడీ విచారణకైనా సిద్ధమేని స్పష్టంచేశారు. రాజ్యాంగం, న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదని, తనపై మోపిన అక్రమ కేసులపై న్యాయస్థానాల్లోనే కొట్లాడుతామని తేల్చిచెప్పారు. ఈ కేసులు ఆరంభం మాత్రమేనని, నాలుగేండ్లలో ఇంకా ఎన్ని కేసులు పెట్టినా ఎదురొంటామని, దేశానికి రక్షణ కవచంలా న్యాయ వ్యవస్థ ఉన్నదని పేర్కొన్నారు. 'నిజాయితీకి ధైర్యం ఎకువ.. రోషంగల్ల తెలంగాణ బిడ్డగా ఏ విచారణనైనా ఎదురొనేందుకు సిద్ధం' అని చెప్పారు. లాయర్లతో విచారణకు బుధవారం హైకోర్టు అనుమతిస్తే 9న ఏసీబీ విచారణకు లాయర్లతో వెళ్తానని తెలిపారు. 16న ఈడీ విచారణకు కూడా హాజరవుతానని, వారు ఏమడిగినా సమాధానం చెప్తానని, దాపరికం లేదు.. దాయాల్సిందేమీ లేదని వెల్లడించారు.



# కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం

## జెండా ఊపి ప్రారంభించిన ఛైర్మన్

**తిరుమల,జనవరి8తెలుగు వెలుగు:**

తిరుమల శ్రీవారి ఆలయం వద్ద నుంచి ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం బయలుదేరింది. కల్యాణ రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు , అదనపు ఈవో వెంకయ్య చౌదరి జెండా ఊపి ప్రయాగ్‌రాజ్‌కు కళ్యాణరథాన్ని పంపారు. ఈ సందర్బంగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ మహా కుంభ మేళా నేపథ్యంలో యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో 2.5 ఎకరాల్లో శ్రీవారి నమూన ఆలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ నెల 13వ తేదీ నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు భక్తులకు స్వామి వారీ దర్శనం కల్పిస్తామని అన్నారు. నమూనా ఆలయంలో స్వామి వారికీ నిత్య కైంకర్యాలు నిర్వహిస్తామని, జనవరి 18, 26, ఫిబ్రవరి 3,12వ తేదీల్లో శ్రీవారికీ ప్రత్యేక కళ్యాణోత్సవ సేవను నిర్వహిస్తామన్నారు. డిప్యుటేషన్‌పై 150 మంది సిబ్బందిని ప్రయాగ్‌లో నియమించామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం కల్పిస్తామని ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు.



# నీళ్లకోసం తండ్లాట

## ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన మహిళలు

**నాగర్‌కర్నూల్, జనవరి 8 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ పాలనలో తాగునీటి కోసం ప్రజలు తంట్లాడుతున్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి పార్టీ ఫిరాయింపులు, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడంలో ప్రభుత్వం బిజీగా దీంతో పాలనా పడకేయడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలోని ఏడో వార్డులో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో చాలా దూరం నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్ల సమస్య తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడీకి కాంగ్రెస్ పావులు : హరీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 8 తెలుగు వెలుగు:**

ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్) పేరిట 15 వేల కోట్లు ప్రజల ముక్కు పిండి వసూలు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ రెండు నాలుకల ధోరణికి ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పైన నాడు అడ్డగోలుగా విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే అసలు రంగు బయటపెట్టిందని విమర్శించారు. "డబ్బులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎల్ఆర్ఎస్ పేరిట డబ్బులు దండుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మేము అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తా"మని గతంలో కాంగ్రెస్ నేతలు మాటలు చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజల నుంచి సొమ్మును దండుకునే కార్యక్రమానికి తెర లేపడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ త్వరలో పుంజుకుంటుందని స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి ప్రకటించడం అంటే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందనే కదా అర్థమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన వల్ల రియల్ ఎస్టేట్ కుదేలైందని మేం ముందు నుంచే చెప్తుంటే బుకాయిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారని నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దాడులు చేయడం మానేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. దారి తప్పిన పాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేయండని సూచించారు.



# ఆర్మీ కెప్టెన్‌గా చెప్పుకొని.. లక్షల్లో వసూలు

**లక్నో,జనవరి 8 తెలుగు వెలుగు:**



ఒడిశాకు చెందిన 40 ఏళ్ల వ్యక్తి.. ఆర్మీ కెప్టెన్ అని చెప్పుకుంటూ.. మహిళల్ని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలాసోర్ జిల్లాకు చెందిన హైదర్ అలీ అనే వ్యక్తి.. రిలేషన్‌షిప్ పేరుతో మహిళలతో పరిచయం పెంచుకునేవాడు. ఆ తర్వాత వాళ్ల నుంచి లక్షల్లో డబ్బులు వసూల్ చేసేవాడు. పోలీసుల వివరాల ప్రకారం.. తన పేరు హర్తిక్ బిగ్లో అని, ఆర్మీ మెడికల్ కార్ప్స్ ఆఫీసర్‌ను అంటూ అతను పరిచయం చేసుకునేవాడు. ఆడవాళ్లతో పరిచయం పెంచుకున్నాక, ఏవేవో కారణాలు చెబుతూ వారి నుంచి డబ్బులు లాగేవాడు. డబ్బులు ముట్టిన తర్వాత ఇక అతను తన కమ్యూనికేషన్ ముగించేవాడు. ఆ తర్వాత మరో లొకేషన్‌కు వెళ్లి కొత్త టార్గెట్లను వెతికేవాడు అని తెలుస్తోంది. మహిళల్ని బెదిరించి వసూల్ చేసిన డబ్బుతో చాలా విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడు. అయితే లక్నోలో ఓ మహిళ పరిచయం అయిన తర్వాత సీన్ మారింది. అతనిపై పోలీసు ఫిర్యాదు ఇవ్వడంతో .. ఆ వ్యక్తి నాటకాలు బయటపడ్డాయి. హైదరాబాద్, కేరళ, కర్నాటక, బెంగాల్ రాష్ట్రాల్లో హైదర్ అలీ సెక్యూర్టీ సంస్థల్లో పనిచేశాడు. ప్రతి సిటీలోనూ అతను మహిళల్ని వంచించినట్లు తెలుస్తోంది. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఫోటోలను అతను ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్స్‌లో పోస్టు చేసేవాడు. ఇండియన్ కమాండో హార్దిక్, ఆర్మన్‌బిగ్లో, ఆర్మీబెగ్లో, సోల్జర్స్3889 పేర్లతో అతను ప్రొఫైల్స్ క్రియేట్ చేశాడు. ఆర్మీ దుస్తులు, త్రీస్టార్ ఫ్లాప్స్, ఆర్మీ బీరెట్, ఫేక్ ఆధార్ కార్డు, ఆర్మీ క్యాంటీన్ కార్డు లాంటి వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతనికి ఏమైనా క్రిమినల్ రికార్డు ఉందా లేదా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తనతో శారీరక సంబంధం పెట్టుకుని, డబ్బులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తి పేర్కొన్నట్లు పోలీసు అధికారి నిపున్ అగర్వాల్ తెలిపారు. మతాన్ని చెప్పకుండానే అందరితో పరిచయం పెంచుకున్నట్లు తెలిసింది. అతని కాల్ రికార్డులను పరిశీలిస్తున్నారు. నలుగురు మహిళలతో లింకు ఉన్నట్లు నిందితుడు అలీ చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.

# బ్యాంకు సిబ్బంది వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**కుమ్రంభీం ఆసిఫాబాద్,జనవరి 8 తెలుగు వెలుగు:**



తీసుకున్న రుణం చెల్లించలేదని బ్యాంకు సిబ్బంది బెదరిరించడంతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం శివపూర్ గ్రామంలో చోటు చేసకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కారం సంతోష్(35) అనే వ్యక్తి జిల్లా కొ-ఆపరేటిట్ సొసైటీ బ్యాంకులో లోన్ తీసుకున్నాడు. అయితే డబ్బుల కట్టలేదని బ్యాంకు సిబ్బంది డబ్బులు కట్టాలని బెదిరింపులకు గురిచేశారు. దీంతో మనస్తాపం చెందిన సంతోష్ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధితుడి కుటుంబ సభ్యులు బ్యాంకు సిబ్బంది పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంతోష్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# భారత భూభాగం ఆక్రమణ

## బంగ్లా కథనాలను తిప్పికొట్టిన బిఎస్ఎఫ్

**న్యూఢిల్లీ,జనవరి8తెలుగు వెలుగు:**

భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ ఖండించింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. 'నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్దా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి' అని బీఎస్ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది. అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్నట్లు బీఎస్ఎఫ్ వివరించింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్ఎఫ్ అభిప్రాయపడింది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది. మాల్దా జిల్లాలో సుక్‌దేబ్‌పూర్‌లో సరిహద్దుల వెంట బీఎస్ఎఫ్, బీజీబీ గార్డ్స్‌కు మధ్య ఫెన్సింగ్ విషయంలో గొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ తర్వాత బీఎస్ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలు పెట్టారు.



# రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద హెచ్‌ఎంపీవీపై స్క్రీనింగ్ టెస్టులు

**న్యూఢిల్లీ, జనవరి 8 తెలుగు వెలుగు:**

దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు వైరస్ ఏడుగురికి పాజిటివ్‌గా తేలింది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో హెచ్‌ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ చేసినట్లు హర్యానా ఆరోగ్య మంత్రి ఆర్టీ సింగ్‌రావు తెలిపారు. హర్యానాలో ఇప్పటివరకు ఒక్క హెచ్‌ఎంపీవీ కేసు రికార్డవలేదని.. అయితే, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. హెచ్‌ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో స్క్రీన్ చేస్తున్నారు. దగ్గు, జలుబుతో ఆసుపత్రులకు వచ్చే రోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వాటిని స్క్రీన్ చేయడంతో పాటు పలు రాష్ట్రాల్లో రోగులను ఉంచేందుకు ఐసోలేషన్ వార్డులను సైతం సిద్ధం చేస్తున్నారు. హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ శ్వాసకోశ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా లేని వ్యక్తులకు ప్రమాదకరం. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల్లో ఎక్కువగా వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంది.




# ముఖ్యమైన సవాళ్లలో జనాభా తగ్గుదల ఒకటి : ఎలాన్ మస్క్

**న్యూఢిల్లీ, జనవరి 8 తెలుగు వెలుగు:**



ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదలపై అపరకుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సవాళ్లలో ఇది ఒకటిగా పేర్కొన్నారు. జనాభా క్షీణతకు సంబంధించిన ఓ గ్రాఫ్‌ను టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనా సహా నైజీరియా, అమెరికా, ఇండోనేషియా, పాకిస్థాన్ వంటి కీలక దేశాల్లో 2018 నుంచి 2100 మధ్య జనాభాలో ఎలాంటి మార్పులు ఉండనున్నాయనే దాన్ని ఈ గ్రాఫ్‌లో చూపించారు. ముఖ్యంగా భారత్, చైనా దేశాల్లో 2100 నాటికి జనాభా క్షీణత తీవ్రంగా ఉంటుందని ఆ గ్రాఫ్‌లో అంచనా వేశారు. ఈ గ్రాఫ్‌ను పోస్టు చేసిన టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ.. 'జనాభా తగ్గుదల మానవాళికి అత్యంత ముప్పు' అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను రీపోస్ట్ చేసిన మస్క్.. 'అవును' అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# రజినీ కూలీ సినిమా వాయిదా

## కారణం ఏంటో తెలుసా..?



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం కూలీ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ కోసం థాయ్‌లాండ్‌కు కూడా పయనమయ్యాడు. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని.. నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13 నుంచి జనవరి 28 వరకు కొనసాగుతుందని కూడా చెప్పాడు. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే కూలీ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేస్తున్నారంటూ ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇదే నిజమైతే ఇంతకీ కారణమై ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా స్పష్టత ఇస్తారేమో చూడాలి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వార్ 2 కూడా ఇదే రోజు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. లోకేశ్ కనగరాజ్ టీం ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించారిన తెలిసిందే. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ఎమర్జెన్సీ సినిమాకు ప్రియాంకాగాంధీని ఆహ్వానించిన కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను కూడా పంచుకుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 10 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే 'ఎమర్జెన్సీ' సినిమాను చూడాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని ఆహ్వానించినట్లు కంగనా తెలిపింది. పార్లమెంటులో ప్రియాంక గాంధీని కలిశాను. ఆమెని కలిసిన అనంతరం నేను చెప్పిన మొదటి మాట.. ఆప్కో ఎమర్జెన్సీ దేఖ్నీ చాహియే (మీరు ఎమర్జెన్సీ సినిమాని చూడాలి). మీకు ఇది బాగా నచ్చుతుంది అంటూ ప్రియాంకాకు చెప్పాను. అయితే ఈ విషయంలో ప్రియాంక కూడా సున్నితంగా స్పందిస్తూ.. అవును కావచ్చు అంటూ తెలిపినట్లు కంగనా చెప్పుకొచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియాంకకు నాన్నమ్మ అవుతుందన్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# గేమ్‌ఛేంజర్, డాకు మహారాజ్‌కు ఏపీ హైకోర్టు బిగ్‌షాక్

ఈ ఏడాది సంక్రాంతికి టాలీవుడ్ నుంచి పెద్ద సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన చిత్రం గేమ్ ఛేంజర్, నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్.. విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు పండుగ బరిలో నిలిచాయి. ఇందులో గేమ్ ఛేంజర్ మూవీ ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఈనెల 12న డాకు మహారాజ్ విడుదల కానుంది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం వస్తుంది. ఈ సినిమాల విడుదల సందర్భంగా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతులు సైతం మంజూరు చేసింది. అయితే ఈ టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయిన విషయం తెలిసిందే. టికెట్ల ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇందులో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు సంబంధించిన మూవీటీమ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల పెంపు జరిగిందని ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేయాలని పిల్‌లో కోరారు. అయితే ఈ పిటిషన్‌ని నేడు విచారించిన హైకోర్టు టికెట్ల రేట్లపై సంచలన తీర్పును వెల్లడించింది. ఈ రెండు సినిమాల టికెట్ రేట్లను 14 రోజులు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వగా.. ఈ అనుమతిని 10 రోజులకు కుదించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం విడుదలైన 10 రోజుల వరకు పెంచిన రేట్లు అందుబాటులో ఉండనున్నాయి.

# శర్వానంద్ కోసం నందమూరి, కొణిదెల హీరోలు

హిట్టు ఫ్లాప్‌లు సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు టాలీవుడ్ నటుడు శర్వానంద్. గతేడాది మనమే అంటూ వచ్చి విజయాన్ని అందుకున్నాడు. అయితే ఈ నటుడు ప్రధాన పాత్రలో వస్తున్న తాజా ప్రాజెక్ట్ శర్వా 37. 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. వారిలో ఒకరు సంయుక్త కాగా మరొకరు యంగ్ బ్యూటీ సాక్షి వైద్య. ఇప్పటికే ఈ సినిమా నుంచి శర్వానంద్ తో పాటు సాక్షి వైద్య ఫస్ట్ లుక్స్ రిలీజ్ అయ్యాయి. తాజాగా ఈ మూవీ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ టైటిల్ లాంచ్ కోసం నందమూరి హీరోతో పాటు కొణిదెల హీరో ముఖ్య అతిథులుగా రానున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే వారెవరు అనేది తెలియాలంటే జనవరి 14 వరకు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీకి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్ ఫిక్స్ అయినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. గతంలో ఇదే పేరుతో బాలయ్య ఓ సినిమా చేశారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.






# ఆ సన్నివేశాలను తొలగించండి

## కోర్టును ఆశ్రయించిన రమ్య

అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని ఫుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.



# నేను ఎవరినీ ఉద్దేశించి అలా వ్యాఖ్యలు చేయలేదు : రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే.. ఈ విషయంపై మరోసారి స్పందించాడు రాజేంద్రప్రసాద్. ఈ విషయంపై నేను ఇటీవల అల్లు అర్జున్‌ని కలిశాను. అయితే బన్నీ మాట్లాడుతూ.. మీరు ఆ మాటలు అనలేదని నాకు తెలుసు అన్నాడు. పిచ్చోడా నేనే అన్నాను అని చెప్పాను. దానికి బన్నీ మీరు అన్నది తెలుసు. కానీ మీరు వేరే ఉద్దేశ్యంతో అనలేదు అని తెలిపాడు. సరిగ్గా చెప్పావు. నా ఉద్దేశ్యం అది కాదు. ఇప్పుడు సోషల్ మీడియా ఎలా తయారయ్యింది అంటే.. నేను నాకు తెలిసిన ఒక మీడియా మిత్రుడిని అడిగాను. నేను మాట్లాడింది ఒకటి అయితే నువ్వు టైటిల్ వేరే ఎందుకు పెట్టావు అని నిలదీయగా.. వాడు అలా థంబ్‌నెల్స్ లేకపోతే ఎవరు చూడట్లేదని తెలిపాడు. దీంతో నేను షాక్ అయ్యాను. ఇలా చేయడం వలన తెలికుండానే నెగిటివ్‌గా పోతున్నాయి. అంటూ రాజేంద్ర ప్రసాద్ చెప్పుకొచ్చాడు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690